Reg. No. 1118. 311549 వారపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 26-8-43 No. 124

స్వాతంత్ర్యం జాతికి జన్మహక్కు ఒకరికొకరిచ్చేవరం కానేరదు

మద్రాసు, ఆగస్టు 25:—

'యుద్ధానంతరం స్వాతంత్ర్యం ఒకజాతి వేరొకజాతికి ప్రసాదించు వరముగా నుండరాదు. స్వాతంత్ర్యము ప్రతిజాతికి జన్మస్వత్వము. నూతన ప్రపంచవ్యవస్థ కనుగుణముగ సాంఘిక రాజకీయ పునర్నిర్మాణము జరుగవలెనన్న తమ భావ్యర్థము నిర్ణయించుకొనుటకు భారతీయులకు సంపూర్ణస్వాతంత్ర్య ముండవలెను.'

నేడు మద్రాసు విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవ సమయమున మైసూరు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి దివాన్ బహదూర్ పి. వెంకటరమణరావునాయుడుగారు పట్టభద్రులకు హితవొసంగుచు పైయభిప్రాయము ప్రకటించిరి.

శ్రీ వెంకటరమణరావు నాయుడుగారింకను ఇట్లు చెప్పిరి.

దైవానుగ్రహముచే ప్రపంచ యుద్ధము మనకు అనుకూలముగా పరిణమించినది. యుద్ధము విజయవంతముగా ముగియుటకు అంకురార్పణ జరిగినది. ఈ కారణముచేత యుద్ధానంతర మేర్పడు ప్రపంచవ్యవస్థను గూర్చి విచారించుట మనధర్మమగుచున్నది. యువకులగు మీరు ఈ నూతనవ్యవస్థలో జీవింపవలసియుందురు. జ్ఞానవిజ్ఞాన సంపన్నులగుటచే నూతన ప్రపంచవ్యవస్థకు మీరు రూపొందింపవలసియుందురు. మారతము నాటి ప్రపంచ వ్యవస్థకును ముందేర్పడగల ప్రపంచ వ్యవస్థకును చాల భేదముండునని వేరుగా చెప్పనవసరములేదు. రెండు ప్రపంచ యుద్ధములను చవిజూచిన తరమువారి మనోభావములు సంపూర్ణముగా మారనగుట నిశ్చయము.

వ్రపంచ సంఘము

మొదట ప్రపంచములో కులాభిమానము పెచ్చుపెరిగియుండెను. తరువాత సంఘాభిమానము, తరువాత జాత్యభిమానము కలిగెను. ఇప్పుడు మానవుడు ఒక మెట్టుపైకి వెళ్లి ప్రపంచ కుటుంబములో తన జన్మసార్థకముచేసికొనవలసియున్నది. ఒక వేళ పూర్వీకుల బుద్ధికుశలత యుద్ధముల నరికట్టగలిగియుండినను, అభివృద్ధిని మాత్రము అరికట్టగలిగియుండెడిదికాదు. ప్రపంచ స్థితిగతులమూలకముగా మనము జాతీయ భావమునుండి ప్రపంచమంతయొక్కకుటుంబమను పైమెట్టుకు వెళ్లక తప్పెడిదిగాదు. వాణిజ్యమునందును, ఆర్థిక విషయములయందును, శాకభోకలు, జ్ఞానవిజ్ఞాన సంబంధమగు విషయములయందును జాతీయ తత్త్వమును మన మధిగమించితిమి. ఒక్క రాజకీయములయందు మాత్రమే మనము జాతీయ తత్త్వకిమునకు కట్టుబడి కాలగతిని యెదురీదుచున్నాము. ఈ ప్రతిఘటనమును మనము శిథిలము చేయవలెను. వీలైనచో ఉత్తమ పద్ధతులను అంతర్జాతీయ న్యాయశాస్త్రము, ఒడంబడికలపల్లను, అవసరమగుచో అహింసపద్ధతి యగు యుద్ధములు, పోరాటముల ద్వారాను ఈ ప్రతిఘటనమును తప్పక అంతమొందింపవలెను. యుద్ధముల నాపుజేయు శక్తి మనకు లేకపోవుటచే, అభివృద్ధికిగాను మనము చెల్లింపవలసిన మూల్యమును రక్తరూపమునను, అశ్రుధారల రూపమునను మనము చెల్లింపవలసి యున్నది. ఐనను, చరిత్రయొక్క పరమార్థమును మనము గ్రహింపనిచో, నూతనవ్యవస్థకు ఆధారభూతములగు సూత్రములను గ్రహింపనిచో ఈ త్యాగమంతయు వ్యర్థమగును. ఈ విశ్వవిద్యాలయమునందు విద్యనభ్యసించి నూతనోత్సాహముతోను, నూతన ఆశతోను నిండియున్న మీరు ప్రపంచమంతయు ఒక్క కుటుంబమను మూల సిద్ధాంతముపై ఆధారపడి వ్యవహరింపవలసియున్నది.

భారతీయుల రాజకీయ ఆర్థిక ప్రతిబంధకములు

ప్రస్తుతము భారతదేశములో మీరు అనేక రాజకీయ ఆర్థిక ప్రతిబంధకములకు లోనై జీవింపవలసినమాట వాస్తవమే. ఐనను వివిధదేశముల సంపర్కమువల్ల ఆర్థిక రాజకీయ విషయములలో విశాలభావము లేర్పడుటచే రేపో మాపో ఈ ప్రతిబంధకములు తొలగకమానవు. ప్రపంచ వ్యవహారములలో మీరు చురుకుగా పనిచేయవలసిన సమయము తప్పక వచ్చును. ఇతర దేశప్రజలతో కలసి మీరు పనిచేయవలసియుందురు. ఇకమీద ప్రత్యేకతకు అవకాశ ముండదు.

విశ్వవిద్యాలయ విధులు

దేశవిజ్ఞానమును, పౌరశక్తిని పోషించుట విశ్వవిద్యాలయముల ముఖ్యధర్మమై యున్నది. ఈ విశ్వవిద్యాలయమునందు జ్ఞానము సంపాదించిన మీరు మీస్వదేశములో పెద్దవారుగా నుండరాదు. మీ పిత్రార్జితమే మో తెలిసికొనజాలనివారుగా నుండగూడదు. మీ సంప్రదాయములను రక్షించుకొనజాలనివారుగా నుండగూడదు. ఇతర దేశములతో మనకు సంపర్కము కలుగుటచేత యితరుల విజ్ఞాన

(2-వ పేజీ చూడుడు)

ఇటలీ ఉక్కుఫ్యాక్టరీపై బాంబులు

ఇటాలియను యుద్ధనావ విధ్వంసము

ఉత్తరాఫ్రికా, ఆగస్టు 25:—

మిత్రవిమానాలు నిన్న నొక ఇటాలియను క్రూయిజరునౌకపై సూటిగా బాంబులు వేసెను. ఆ యుద్ధనావ తునలుబడెను.

సిసిలీ చుట్టుప్రక్కల సమీపంగా ఉన్న ప్రదేశాలపై మిత్రవిమానాలు నిన్న రాత్రి బాంబులు వేసెను. టారీ అనంబియా టూవద్దనున్న రెండు రైలుమార్గములమీదను బాంబులు చాలా వేయబడెను. దానికి సమీపంలో ఒక పెద్ద ఉక్కుఫ్యాక్టరీకలదు. జానిమీద 4 వేల పౌనుల బాంబు ఒకటి పడి ఆ ఉక్కుఫ్యాక్టరిని బీభత్సము చేసెను. ఇచటనున్న రైలుమార్గములన్నింటిని ధ్వంసంచేయుటకు మిత్రవిమానాలు సంకల్పించి బాంబులు వేయుచున్నవి.

ఇటలీ దక్షిణాగ్రభాగంలో 15 వేల చదరపుమైళ్ల ప్రాంతములమీద ఆనుదినము మిత్రవిమానాలు బాంబులు వేయుచునే యున్నవి. స్పారీమీదను, కాసెక్ విల్లారీ మీదను, తూర్పుకోస్తాలోని సెబారీమీదను బాంబులువేయబడెను. ఈ ప్రదేశాలనుండి చాలా ముఖ్యమైన రెండునూడు రైలుమార్గములు పోవుచున్నవి. ఈ రైలుమార్గములను ధ్వంసంచేయుటకై ఇచట బాంబులు ఎక్కువగ వేయబడుచున్నవి.

రేడియోలో చర్చిలు ప్రసంగం

అట్టావా, ఆగస్టు 25:—

వచ్చే ఆదివారం లండను పైము ప్రకారంగా సాయంత్రం 5 గంటలకు అనగా ఇండియాలోని స్టాండర్డు పైము ప్రకారం రాత్రి 11-30 గంటలకు బ్రిటిషుప్రధాని చర్చిలుగారు కెనడానుండి రేడియోలో ఉపన్యసించెద రని నేను అధికారరీత్యా ప్రకటింపబడెను.

ఇండియా, సింహళ దేశాలనుండి జపానుపై యుద్ధ సంరంభము

తూర్పు ఆసియాకు లార్డు మౌంట్‌బాటన్ సేనాధిపత్యం

క్విబెకు, ఆగస్టు 25:—

ఇండియా సిలోనులనుండి జపానుపై యుద్ధచర్యలు సాగించుటకు తూర్పు ఆసియా ప్రాంతానికి ప్రత్యేక సైనికాధికారిని నియమింప తీర్మానింపబడినది. ఇది ఉత్తర ఆఫ్రికాలో నిర్మింపబడిన ప్రత్యేక సైనికాధిపత్యము పోలియుండును. ఈ పదవికి వైస్ అడ్మిరలు లూయి మవుంటుబాటను ప్రభువు నియమింపబడిరి. ఈ నియామకమును జార్జిరాజుగారు అంగీకరించిరి అని అధికార ప్రకటన వెలువడినది.

క్విబెకులో చర్చిలు రూజ్‌వెల్టు సంభాషణలు ముగిసిన 24 గంటలలోపుగ తూర్పు ఆసియా ప్రత్యేక సైనికాధికారిని యామక ప్రకటన జరిగినది. దీనివల్లటి క్విబెకుసంభాషణలలో జపానుపై సాగింపవలసిన యుద్ధకార్యములు గురించియు, వైనాకు తగుసహాయ మొసగు విషయము గురించియు ఎక్కువశ్రద్ధవహింపబడెనని ఊహింపవచ్చును. త్వరలోనే దూరప్రాచ్యంలో యుద్ధం తీవ్రరూపం దాల్చవచ్చుననికూడ చెప్పవచ్చును. ఇండియా సిలోనులయందు నావిక వైమానిక కేంద్రముల నేర్పరచుకొని రంగూనునుండి సింగపూరు వరకు జపానువారు ఆక్రమించుకొనియున్న రాజ్యభాగాలపై విమాన నౌకాదాడులను సాగింపవచ్చును. ఇండియానుండి బర్మాపై దండయాత్ర ప్రారంభింపవచ్చును. ఈవిధమున ఆస్ట్రేలియాప్రాంతాన కేంద్రీకరింపబడిన జపానుసేనలలో కొంతభాగాన్ని ఇతరరంగాలకు తెప్పించి ఆవిధంగ జేనరలు మాక్ఆర్తరుగారి యుద్ధకార్యములకు తోడ్పడుట సాధ్యమగును.

సంగ్రహ జీవితచరిత్ర

లూయిమవుంటు బాటనుప్రభువు జార్జి రాజుగారి సన్నిహిత బంధువు. వీరి వయసు 43. ప్రస్తుతం వీరు బ్రిటనులో నావిక వైమానిక సైనికసమిస్తి అధికారవర్గంలో ప్రధానోద్యోగిగ యున్నారు. వీరు తమ ఉద్యోగధర్మములను నిర్వర్తించుటలో ఉత్సాహము నైపుణ్యము ప్రకటించిరి. కాసబ్లాంకాసహాసభలో వీరు సైనికశాఖాధికారులలో ఒకరుగ చర్చలలో పాల్గొనిరి. జపానుపై సాగింపవలసి యుద్ధతంత్రమునకు వీరి అనుభవము అన్ని విధములా లాభకారిగ నుండునని తలవబడుచున్నది.

రాజకీయ సమస్యలు

విషయ పరిజ్ఞానముకల ఒక ప్రముఖుడు క్విబెక్ సమావేశ ఫలితములనుగూర్చి ఈ క్రిందివిధముగా చెప్పెను:—

హిట్లరు బాగుగా బలపరచుకొన్న ఐరోపాఖండముపై పెద్దయుద్ధ రాయబారి నిమగ్నుగా ప్లాను లు తయారు చేయబడినవి. మొదట ఐరోపాఖండములో ప్రచండమైన విమానదాడులు జరుగును. ఈదాడులు ఫలప్రదమై సేనలను దింపదగినసమయము వచ్చినప్పుడు దండయాత్ర జరుగును.

జపానుపై గూడ యుద్ధము జోరుగా సాగింపబడును. ఐరోపాలో జరిగినట్లు జపానుపైగూడ ప్రారంభదశలో ప్రచండ విమానదాడులు జరుగును.

ఐరోపాఖండమునందలి దేశములు జర్మనీ వశమునుండి తొలగునప్పుడు ఉత్పన్నమగు రాజకీయసమస్యలను పరిష్కరించువిషయమునగూడ బ్రిటను-అమెరికాలు తాత్కాలిక నిర్ణయములు గావించెను. రష్యావారితో కలిసి రాజకీయ, సైనికవిషయములను నర్చించుచు యిప్పుడు బ్రిటను-అమెరికాలు సిద్ధముగా నున్నవి. ఇట్టిసభకు హాజరుకావలెనని మంగళవారమునాడు గావించిన ప్రకటనలో చర్చిల్ రూజువెల్టుగారలు రష్యా నాహ్వానించిరి.

రాజకీయఫలితములు

క్విబెక్ సంభాషణల రాజకీయఫలితములను గూర్చి ఒక బ్రిటిషుప్రముఖు డిట్లు చెప్పెను:—

క్విబెక్ సభ కేవలము సైనికవ్యవహారములను మాత్రమే చర్చింపలేదు. హిట్లరువశమునుండి తప్పింపబడిన దేశముల పరిపాలనమునం దవలంబింపవలసిన సిద్ధాంతములను గూడ సభ చారుచర్చించిరి. ఇటలీనుండి జయించిన దేశములలో మనము జయప్రదముగా కొనసాగించిన విధానమును మిత్రదేశములలో వర్తింపజేయ వీలులేదని అంగీకరింపబడినది. జర్మనీ జయించిన దేశములు లండనులో క్రమమైనప్రభుత్వములు నేర్పరుచుకొనియున్నవి. వానితో బ్రిటిష్ అమెరికాలకున్నసంబంధములకలవు ఇట్టి దేశములలో ఇటలీసంస్థి జయించినదేశములలో నవలంబించుపద్ధతి అవలంబింపవీలుండదు. ఇందువిషయమై ఆయాప్రభుత్వములవారితో సమాలోచనలు సాగుచున్నవి.

జపానుతో దీర్ఘయుద్ధం జరుగుతుంది

లండను, ఆగస్టు 25:—

క్విబెక్కుసభలో చేసిన సమాలోచనలను గూర్చి నిన్న బ్రిటిషు ప్రధానియగు చర్చిలుగారు ఒకప్రకటన చేయుచు "జపానుతో చేయవలసిన దీర్ఘయుద్ధానికిని సద్యఃసమరమునకునున్నూ కావలసిన పథకము తయారు చేయబడినది" అన్నారు. ఈ వాక్యమును విమర్శిస్తూ యూరోపైరుపోస్టు అను పత్రిక యిట్లు వ్రాసెను.

యూరోపులో జర్మనీతో యుద్ధము పూర్తిచేసి జర్మనీని ఓడించుటకు కొంతకాలము పట్టునని, ఈ లోగా జపాను తన బలమును బాగావృద్ధి చేసికోగలదు. ఆక్రమితి రాజ్యాలలో తన బందోబస్తులను మరింత అభేద్యముగా కట్టుదిట్టము చేసికోగలదు అందువల్ల అప్పుడు జపానును ఓడించుటకు దీర్ఘకాలసమరం చేయవలసి యుండును కాని, యీలోగా వైనాలో జపాను మరింత తీవ్రంగా నిర్బంధించి వైనా ప్రజలను యెక్కువగా హింసించి పీడించును. వైనా ప్రజలు ఆ బాధలను సహించలేని స్థితిలోకి రాగలరు. కనుక ప్రస్తుతం జపానుసేనలు అక్కడ అంత తీవ్రంగా విజృంభించకుండా త్రొక్కియుంచుటకు సద్యః కొన్ని ప్రతీకారములను జపానుకు చేయుచుండవలెను

క్విబెక్కు సభను రష్యా ఆమోదించెనా?

లండను, ఆగస్టు 26:—

డెయిలీ హెరాల్డు పత్రిక యిట్లు వ్రాసెను:—

నిన్నరాత్రి క్విబెక్కునుండి రూజువెల్టు చర్చిలుగార్లు చేసినప్రకటనను బట్టిచూడగా క్విబెక్కుసభలో చేయబడిన నిర్ణయములను రష్యా ఆమోదించినట్లుగా మూచకలేమిన్నీ కన్పించుటలేదు. ఇంగ్లాండు అమెరికాలతోబాటు రష్యాకూడా ఇటువంటి యుద్ధతంత్ర సంబంధమైన ప్రధాన విషయములలో కలిసి సంప్రతించి సమాలోచించుచుండుట నిమిత్తమై ఒక సంప్రతింపు ప్రతినిధివర్గము స్థిరంగా ఏర్పడి వ్యవహరిస్తూ ఉండవలెను. ఈ 3 రాజ్యాలతాలూకు అట్టి ప్రతినిధి వర్గము సమాలోచనలంచేసి నిర్ణయించే కార్య పద్ధతులను క్రమక్రమంగా అమలుపరచి శత్రుపీడిత రాజ్యాలకు విమోచన కల్గించుటకు సాధ్యమగును.

అట్లాంటికు ఛార్టరులో అకుంఠిత విశ్వాసం

ప్రపంచపునర్నిర్మాణ విధానం

కెనడా పార్లమెంటులో రూజ్‌వెల్టు ప్రసంగం

ఒటావా, ఆగస్టు 25:—

"పిలైనంతత్వరగా ఓజయము సాధింపుటను గురించియు, అభిన్నములగు యుద్ధాశయముల సఫలీకరణమును గురించియు బ్రిటను కనడా అమెరికా సంయుక్త రాష్ట్రముల మధ్య క్విబెక్ సమావేశములో చర్చలు జరిగెను. యుద్ధానంతరము అందరికి క్షేమదాయకమగు రీతిగా ప్రపంచ పునర్నిర్మాణము చేయవలసినవిధము, మరల యుద్ధము తలయెత్తకుండ తగిన కట్టుదిట్టములు చేయవలసిన అవశ్యకత, చర్చలలో చాలా ప్రాధాన్యమునహించెను" అని కెనడా పార్లమెంటులో అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్‌వెల్టుగారు ప్రసంగించుచు వివరించిరి.

ఉపన్యాస వివరములు — "మాకు సన్నిహిత దేశమువారగు మిమ్ము మరల కలసికొనుటకు ఉత్సాహమగుచున్నది. మీ విశ్వవిద్యాలయమొసగు గౌరవ బిరుదమును అందుకొనుటకై 5 ఏళ్ల క్రిందట, మీ దేశమునకువచ్చితిని. అది, పోలాండుపై జర్మను దండయాత్రకు ఏడాది పూర్వము. పెర్ల్ హార్బరుపై జపాను విజృంభణకు మూడు సంవత్సరముల పూర్వము.

అమెరికాఖండము నిర్వహించవలసిన పాత్ర

యూరోపు ఖండములో పౌడమూపు కలతలు కలహములు ఇంతదూరమున అమెరికా ఖండములోనున్న మనకు అంటవు, అంటుపల్ల మనకు ప్రమాదము కలుగదు, అని ఉదాసీనత వహించుటకు వీలులేదని అప్పుడే హెచ్చరించి యుంటిని. ఇప్పుడు మన ఖండము ఏమి యెత్తు యెత్తును అని యూరోపులో అన్ని దేశముల సైనికాధికారులు ఎంత శ్రద్ధగా యోచనలు చేయుచున్నారో, ప్రత్యక్షంగా చూచుచున్నాము. సైనిక బలాధిక్యత, పత్రికవ్యాపార బాహుళ్యం, సహజసంపద సమృద్ధి కల మన సహాయమువల్లనే ప్రపంచములో శాశ్వత శాంతిప్రతిష్ఠితము కాగలదు.

మిత్రమండలి దేశములలో ఏదియు ఈ యుద్ధమును వాంఛించలేదు. ఇతర దేశములవారిని యెంతమందిని చంపిన అంత గొప్పయను గర్వోద్రేకముగల అక్షీను దేశముల వారే ఈ యుద్ధము తెచ్చిపెట్టిరి. యుద్ధమునకు పూర్వము కెనడా అమెరికా సంయుక్త రాష్ట్రములవా రెంత సహవాసముగా నుండిరో ఈ యుద్ధసమయమునను అంత సహాయ సహకారములతో మెలగుచున్నారు. మన యిరు దేశములసేనలు బ్రిటిషు సేనలతో కలసి సిసిలీలో చేపట్టిన అద్భుతవిజయమును నేను స్మరించుచున్నాను.

జపాను ఓటమి ప్రారంభమైనది

ఉత్తర పసిఫికులో అల్యూషియను దీవుల మీదుగా ఉత్తర అమెరికాకు దగ్గరగా నున్న భాగమును జపాను ఏడాదిక్రిందట ఆక్రమించి మనపై దండెత్తుటకే మోయునుద్యమము కలిగించెను. మనవారిలో కొందరు గాబరాపడి మనకున్న బలమునంతటిని ఇచ్చటికే పంపవలెననియు, తూర్పున అట్లాంటిక్ మధ్యధరా సముద్రముల మీదుగా జర్మనీపై సేనను పన్నుయిలను బ్రిటనుకు సహాయముగా పంపుట మానుకొనవలెననియు సలహాలిచ్చిరి. కాని అంతకన్న వివేకశాలులగువారి సలహాల ప్రకారము నడచితిమి. అల్యూషియను దీవులలో కొన్నిరాతినేలలను పట్టుకొనుటకుగాను యూపస్తు బలమును వినియోగింపలేదు. అట్లాంటిక్ మధ్యధరా సముద్రముల మీదుగా జర్మనీని అణచుటకు వలయు సేనలను పన్నుయిలను జీరకట్టితిమి. మనకు దూరమునన్నున్న వైనాకును సైబీరియా పసిఫికు రంగమునకును సేనలను జపానువారి పైకి దబ్బగొట్టు నిమిత్తం బయలుదేర దీసితిమి. దూరదృష్టిగల ఈ కార్యక్రమమును అనుసరించి అల్యూషియను యుద్ధమునకు

(4 వ పేజీ చూడుడు)

యూక్రేనురంగం దక్షిణ ప్రాంతాన యుద్ధతీవ్రత

సోవియటుసేనల పురోగమనం

లండను, ఆగస్టు 25:—

యూక్రేనురంగంలో దక్షిణ ప్రాంతాన యుద్ధం గంటగంటకు అతి తీవ్రరూపం దాల్చుచున్నది. డానెట్టు బేసినులో శత్రు స్వాధీనమునందున్న కొన్ని సురక్షిత ప్రదేశాలను సోవియటు సేనలు ధ్వంసమొనర్చినవి. జర్మనులు రిజర్వుపైనికులను ఆయుధసామగ్రిని ఈ ప్రాంతమునకు పంపుచున్నారు కాని వీరి ప్రయత్నములు ఫలింపుటలేదు.

ఖార్కొవునకు వాయవ్యపుదిక్కున రష్యులు విజృంభించి 60 నివాసస్థలాలను పట్టుకొనిరి. డానెట్టుబేసినులో జర్మని రక్షణశ్రేణులను ధ్వంసమొనర్చిన రష్యగా సేనలు పురోగమనం సాగిస్తున్నాయి. వరోషిలోవ్‌గ్రాడు స్టాలినోలు మధ్య జర్మనులు తిరుగుదాడి సలిపిరిగాని అపజయంగాంచిరి. 250 మైళ్ల యుద్ధరంగం పొడుగున రష్యులదే పైచెయ్యి గ యున్నది.

ప్రధానమగు రోడ్లుగలిగియు నగరమగు ఇంకాయను రష్యనులు స్వాధీనపరచుకొని పురోగమనం సాగించుచున్నారు.

సంఘద్వేషం సమసిపోవాలి మద్రాసు గవర్నరు హితవు

మదరాసు, ఆగస్టు 24:—

మదరాసుప్రభుత్వ మహమ్మదీయ కళాశాల రజతోత్సవనందర్భంలో వుపన్యసిస్తూ మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోపుగారు ప్రపంచం శాంతిసుఖదాయకంగా వుండవలె నన్న సర్వత్రా సాంఘిక, మతద్వేషాలు అంతరించవలె నని ప్రకటించిరి.

ప్రిన్సిపాలు డా॥ ఎం. అబ్దులహకు గారు కాలేజి చరిత్రను తెల్పుచు 1918 సం॥ స్థాపింపబడిన యీ కాలేజికి ప్రిన్సిపాలుగ్రీసు గారు చాల దోహదమొసగిరనియు, యిపుడు విద్యాశాఖ డైరక్టరుగ నున్న స్టాదంగారు తమస్కీములన్నింటిని మంజూరు చేయుచు చాల సహాయపడుచున్నారనియు, యీ కాలేజిలో ఉత్తీర్ణులయినవారు పెద్ద పదవులందు నున్నారనియు, పైన్యంలో కూడ పెక్కుమంది చేరిరనియు తెలిపిరి. తమ కాలేజిలో ఇస్లామికు విజ్ఞానం చరిత్రలకుఆవర్నుకోర్సుఏర్పాటుచేయ ప్రభుత్వంవారు తోడ్పడవలెనిరి.

గవర్నరు

గవర్నరుగారు ఉపన్యసిస్తు యీ కాలేజి బాగా అభివృద్ధిచెందినందుకు సంతసించుచున్నామనిరి. ఈ కాలేజిలోనే విద్యార్థిగ నుండి ప్రిన్సిపాలయిన హకుగారిని అభినందించిరి.

"నేను పెద్ద విద్యావంతుణ్ణి కాను. నేను కారణాంతరాలచే విశ్వవిద్యాలయంలో చదువలేదు. కనుక విద్యావిషయముల గూర్చి ఉపన్యసించవలసినపుడు అతిభీతియంతోనే మాట్లాడెదను. కాని ఒక్క విషయంమాత్రం చెప్పగలను. మా ప్రభుత్వంవారు యీ కాలేజీని చాల పొదుపుగాతో చూసి ఎల్లసహాయమును చేతురు." అనిచెప్పి, ఈకాలేజిలోను హాస్టలులోను మహమ్మదీయేతరులు గూడ కొందరు చేర్చుకొనబడిరనియు, వారికిని ముస్లిములకు యిట్టి అనూయలేక సామరస్యముతో నున్నారని వినుటకు ఎంతయు సంతసించుచున్నామనియు తెలిపిరి.

ఈ దేశములోనే గాక ప్రపంచ మంతటను గూడ సాంఘిక ద్వేషమును రూపుగూపవలెను. ప్రపంచము యిదివరకు కన్న యిక్కడందు సౌఖ్యప్రదముగా నుండాలన్నచో తరగతి, జాతి మత భేదాలను ఏ షియాలోను యూరోపులోను లేకుండాచేయాలి." అని గవర్నరుగారు తెలిపిరి. ఈ సభకు షేఖ్ అబ్దుల్ రహీం ముస్లిములు వచ్చినారనియు, శాస్త్రాధిపత్యం వహించునపుడు 3½ సం॥ల క్రిందటనుండిముస్లిముసంఘంవారొసంగినసహకారమునకు కృతజ్ఞత తెలుపుచున్నానని, అబ్దులు హమీదుఖానుగారు వందనము లర్పించుచు, ఆంధ్రులకు ఆంధ్రవిశ్వవిద్యాలయమెట్టిదో యీ కాలేజి యీ రాష్ట్రపు మహమ్మదీయులకటువంటిదనిరి. దీనిని విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయాలని కోరుచున్నామనిరి.

ప్రదర్శనం

మహమ్మదీయ చరిత్రను విజ్ఞానమును తెలుపుచట్టి ప్రదర్శనము ఏర్పాటు చేయబడెను. అందు మధ్య యుగంనాటి భారతీయ చరిత్రను, ఆక్బరు జీవితమును తెలుపు చిత్రములు గలవు. ఇండియా ప్రభుత్వం హైదరాబాదు, ఢిల్లీ, లక్నో ఆగ్రాలనుండి తెచ్చిన వస్తువులు చాల గలవు. మొగలాయి చిత్రకళ ప్రదర్శించు చిత్రములు 300 గలవు. మహమ్మదీయప్రసక్త అనేకమైన రాజునకు, ఈజిప్టురాజునకు టెహరానురాజునకు వ్రాసిన లేఖలు అసలుప్రతులును, ఔరంగజేబు, షాజహాను, జహాంగీరుల ఫర్మానాలును ప్రదర్శింపబడెను. ప్రాచీన ముస్లిము రాజులనాణెములు, ఇళ్లలోగోడల నమర్చదగిన చిత్రములుగలవు. రూ 5000 విలువగల బంగారువిళ్ళ గలదు. ఔరంగజేబుకత్తి అరబ్బులు కనిపెట్టిన శాస్త్రవిషయములు శస్త్రచికిత్సాయంత్రములు మసీదుల ప్రతిమలు కర్నాటక నవాబుల కెంపులు వజ్రాలతో నమర్చినఉద్దుతురములు గల ఫలకము, చిత్రవిచిత్రపుకుట్టుపనిగలచీరలు ప్రదర్శింపబడినవి.

ఈ ప్రదర్శనం ఆగస్టు 30 వరకునుండు.

జర్మని రహస్యఆయుధం

ఐదుమెట్లదూరం సర్వము ధ్వంసమొనర్చు బాంబు

మాడ్రిడు, ఆగస్టు 24:—

జర్మనీ ఒక రహస్యపు ఆయుధాన్ని కనిపెట్టినదని కొన్ని నెలలనుండి వదంతులు ప్రబలియున్నవి. 5 మైళ్లు చుట్టుకొలత ప్రదేశము నంతటను బూడిదగచేయు శక్తిగల ఒక బాంబును జర్మనీ కనిపెట్టినదనియు, యిచే ఆ రహస్య ఆయుధమనియు స్పెయినులోని ఈ పత్రిక బర్లినునుండి లేఖరి వ్రాయుచున్నాడు.

బొహీమియాకు క్రొత్తప్రొటక్టరు

లండను, ఆగస్టు 24:—

జెకోస్లోవేకియాలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలవల్ల అచట జర్మనుబలము వృద్ధిచేయబడెను. అదివరకు అచట జర్మను అధికారిగానున్న బాకనువాన్ న్యూరత్ అచటినుండి తొలగింపబడి ఆతనికంటె ఎక్కువ నిష్కల్మషంగా వ్యవహరించే మరొక నాజీనాయకుడు అతని స్థానమందు నియమింపబడవలసిన ఆగస్టు హెర్డుడినదని బర్లినురేడియోలో ఒకవార్త ప్రకటింపబడినది. జెకోస్లోవేకియాలో క్రొత్తగా నియమింపబడిన నూతనాధికారవర్గము జర్మనీలోని మంత్రివర్గముతో సమానప్రతిపత్తి కలదై యున్నది. ఈ పౌతనాజీనాయకులను అంతరంగిక పార్టీనాయకులకు జెకోస్లోవేకియాలో సర్వస్వతంత్రాధికారములు సంగబడినవి. బొకనువాన్ న్యూరతుయొక్క స్థానమందు బొహీమియాకు మొరేవియాకు ప్రొటెక్టరుగా (సంరక్షకుడుగా) ప్రస్తుతం జర్మనీ వాణిజ్యమంత్రిగానున్న డాక్టరు విల్హెల్మ్ ఫ్రిక్కుగారు హిట్లరుచే నియమింపబడిరని జర్మనురేడియో ప్రకటించెను. జర్మను జెస్టాపో (గూఢపోలీసు దళమునకు) అధిపతియగు హెర్. హిమ్లరుగారు ఫ్రిక్కుగారిస్థానే జర్మను స్వదేశాంగ మంత్రిగా నియమింపబడిరి.

క్రోపెన్‌హాగన్ జర్మనులు ఆక్రమించారు

స్టాకుహోం, ఆగస్టు 25:—

కోపెన్‌హాగనును పూర్తిగ జర్మనులు ఆక్రమించారు. డెన్మార్కునుండా దక్షిణంగా జర్మనుసేనలు పోహూన్నవని స్వీడిష్ పత్రిక ఒకటి వ్రాయుచున్నది. నార్వేనుంచి సెలవు ఇవ్వబడిన సేనలు ఇంటిముఖంగా పోవటంలేదు. గతవారంలో మూడు రోజులుగా సైనికులు నిండుగానున్న 23 రైలుబండ్లు జట్లండ్‌నుండా పోయెను. నార్వేకు తిరిగి సేనలుపంపవలెనన్న వారు హడావిడ పడవలెను.

డేనిష్ ప్రభుత్వం మంగళవారం ఉదయం రెండుసారి ప్రత్యేక సమావేశము జరిపినది. జర్మనులేమైన క్రొత్తతాఖీదునుపిలేరేమో తెలియదు. జర్మనులు ఏదో చర్యకైకొనినిశ్చయించుకొన్నట్లున్నది.

విధ్వంసక చర్యలు

రాయిటర్సు విలేఖరి ఇట్లువ్రాస్తున్నాడు. కోపెన్‌హాగన్‌లో సోమవారంరాత్రి బోట్ల విధ్వంసక చర్యలు సాగెను. విమానాలకు విగ్నుత్పత్తి సరంజామా తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మూలించబడెను. రేవులో జర్మనీ ఎనుమతికి సిద్ధంగా నుంచబడిన స్టోర్సును నిష్ప్రయోజనపరిచారు. రేడియోవస్తువులను ఉత్పత్తిచేయు లారిట్సెనూసెన్ ఫ్యాక్టరీగూడా బాంబులవల్ల నాశనమయ్యెను.

క్రోపెన్‌హాగన్ జర్మనులు ఆక్రమించారు

స్టాకుహోం, ఆగస్టు 25:—

కోపెన్‌హాగనును పూర్తిగ జర్మనులు ఆక్రమించారు. డెన్మార్కునుండా దక్షిణంగా జర్మనుసేనలు పోహూన్నవని స్వీడిష్ పత్రిక ఒకటి వ్రాయుచున్నది. నార్వేనుంచి సెలవు ఇవ్వబడిన సేనలు ఇంటిముఖంగా పోవటంలేదు. గతవారంలో మూడు రోజులుగా సైనికులు నిండుగానున్న 23 రైలుబండ్లు జట్లండ్‌నుండా పోయెను. నార్వేకు తిరిగి సేనలుపంపవలెనన్న వారు హడావిడ పడవలెను.

డేనిష్ ప్రభుత్వం మంగళవారం ఉదయం రెండుసారి ప్రత్యేక సమావేశము జరిపినది. జర్మనులేమైన క్రొత్తతాఖీదునుపిలేరేమో తెలియదు. జర్మనులు ఏదో చర్యకైకొనినిశ్చయించుకొన్నట్లున్నది.

విధ్వంసక చర్యలు

రాయిటర్సు విలేఖరి ఇట్లువ్రాస్తున్నాడు. కోపెన్‌హాగన్‌లో సోమవారంరాత్రి బోట్ల విధ్వంసక చర్యలు సాగెను. విమానాలకు విగ్నుత్పత్తి సరంజామా తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మూలించబడెను. రేవులో జర్మనీ ఎనుమతికి సిద్ధంగా నుంచబడిన స్టోర్సును నిష్ప్రయోజనపరిచారు. రేడియోవస్తువులను ఉత్పత్తిచేయు లారిట్సెనూసెన్ ఫ్యాక్టరీగూడా బాంబులవల్ల నాశనమయ్యెను.

ఇండియా భవిష్యత్తు
యిపుడు నిర్మింపబడుచున్నది
అట్టి భావినిర్మాణమునకు
తోడ్పడుడు.

యుద్ధకావ్యముల ప్రదర్శనము
చూచి తెలిసికొనుడు.

మద్రాసులో ఆగస్టు 27 తేది గొప్ప ప్రారంభము.

టెక్నికల్ ట్రేయినింగు; టౌన్‌ప్లానింగ్; మోడల్ ఫారములు; ట్యాంకుయుద్ధాలు; విమాన విశేషప్రదర్శనములు; కంటెన్టు సర్వీసుల పనులు; విజయాన్ని సాధించే ఆయుధాల అద్భుత ప్రదర్శనము.

ప్రవేశము ఉచితము.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు

దావా నెం. 2207 అఫ్ 1943

వాదులు:— పిడూరి మునిస్వామినాయుడు అండ్ మునియమ్మాళ్.

ప్రతివాది:— ఏ. రంగస్వామినాయుడు.

ప్రతివాదిపైన రూ. 84/- లకు వేసిన సదరు దావా 10-9-1943 తేదీ 3-వ జడ్జీగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినది.

టి. పి. కన్నాభిరాజు,
వాదులతరపు కౌన్సెల్.

తక్షణం కావలెను

బందరు గవర్నమెంటు హైయర్ ఎలిమెంటరీ స్కూలులో పనిచేయుటకు 30-3/2-45-2/2-55 స్కేలులమీద నెకండరీగ్రేడు ట్రెయినింగు అయిన ఒక టీచరు టెంపొరరీగా కావలయును. దీనికి అభిలషించువారు తమ దరఖాస్తులను 31-8-43 తేదీలోపల స్కూలు ఆనరరీ కరెస్పాండెంటుగారి పేరట పంపుకోవలెను. క్రింది వివరములు దరఖాస్తులో పూర్తిగా వ్రాయవలెను. (1) వయసు, (2) కులము, మతము (3) అర్హతలు (క్వాలిఫికేషనులు) (4) పూర్వపు సర్వీసు యొక్క వివరములు.

2. ఉద్యోగము ప్రస్తుతము ఈ స్కూలు సంవత్సరాంతమువరకు మాత్రముండును ట్రెయినింగు క్వాలిఫికేషనుతోపాటు తెలుగు విద్వాన్ పరీక్ష అయినవారి దరఖాస్తులకును, షెడ్యూల్డు క్లాసులవారి దరఖాస్తులకును ప్రాధాన్యత చూపబడును.

బందరు 28-8-43 — వేమూరి రామజీరావు, ఆనరరీ కరెస్పాండెంటు, గవర్నమెంటు హయ్యర్ ఎలిమెంటరీస్కూలు.

బందరు గవర్నమెంటు హైయ్యర్

ఎలిమెంటరీ స్కూలులో పనిచేయుటకు నెల 1 కి రు 30/-ల జీతముమీద టెంపొరరీగా ఒక టెడర్‌వర్కు ఇన్‌స్ట్రక్టర్ కావలెను. దరఖాస్తుద్వారు మద్రాసుగవర్నమెంటు టెడర్‌గ్రేడ్సు ఇన్‌స్టిట్యూటులో ట్రెయినింగయి పరీక్షలో ఉత్తీర్ణులయినట్లు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌గారి వద్దనుండి సర్టిఫికేటు పొందినవారుమాత్రమే దరఖాస్తులను 31-8-43 తేదీలోగా మాకు పంపుకోవలెను.

ఇన్‌స్టిట్యూషన్ ప్రిన్సిపాలు (ప్రధానాచారి)గారివద్దనుండి సత్ప్రవర్తన విషయమై సర్టిఫికేటును కలిగియుండవలెను పై సర్టిఫికేట్లు కాపీలను దరఖాస్తుతో జతపరచవల్లయును. ఒరిజినల్స్ అవసరమైన స్వయముగా చూపవలయును. దరఖాస్తులో లిఖించిన వివరములు పంపుకోవలెను. (1) వయసు, (2) కులము, మతము (3) అర్హతలు (క్వాలిఫికేషనులు) (4) పూర్వపు సర్వీసు ఉన్నయెడల వివరములు తెలుపుకొనవలెను.

బందరు 28-8-43 — వేమూరి రామజీరావు, ఆనరరీ కరెస్పాండెంటు, గవర్నమెంటు హయ్యర్ ఎలిమెంటరీస్కూలు.

గింజలు తీసిన చింతపండు

సరకు సిద్ధముగానున్నది. నాణ్యమైన టెంబర్ పెట్టి పంపుకు. 84 పౌండ్ల బుట్ట మదురు ఎఫ్. ఎ. ఆర్. కు రు. 20/-కనీసం ఒక బుట్ట తీసుకోవలెను. రవాణాకు, మద్రాసు సిటీలో సప్లయి కమిషనరుగారి పర్మిట్‌తో, ఆర్డరు పంపుకొనుడు.

వి. పశుపతి,
255, నెస్టు మాన్షన్ స్ట్రీట్, మదురై.

నోటీసు

చిత్తూరు జిల్లాలో పర్‌ఫ్లష్ గా నిలవయున్న పలితపండు ప్లాకులలో నుండి మద్రాసునకు 20,000 మణుగులు తెప్పించుకొనుటకు, మద్రాసు, సిటీ సప్లయిల కమిషనరుగారు (బోర్డు ఆఫ్ రెవెన్యూ) అనుమతి యొసంగినారు. కావున ఇచటను సరకు మద్రాసునకు తెప్పించుకొనగోరు మద్రాసు వర్తకులు, వెంటనే మద్రాసు కలెక్టరుగారికి దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

ఎ. ఆర్. సి. వెస్టులేక్,
కలెక్టరు.

ప్రేమ లేఖలు

నీటిలో వట్టి పులకరింపజేసే రహస్య ప్రేమ లేఖలు కలవు. రహస్యంగా నమూనా కోసం మంచి పుస్తకం. ఎలుకలు కాపాడుకోవలసిన అవసరములేదు. కొద్ది ప్రతులు మాత్రమే మిగిలి ఉన్నవి. స్వంతపడుము. [illegible] 11 (2-7-9)

KARTAR SINGH ATISH,
Lal Chowk, (3) Lahore.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ ద్వాదశి 1943 నం॥ ఆగస్టు 27 శుక్రవారం

శ॥ ద్వా రా 7-15పున రా 6-10వర్జ్యం రా 3-0 ల 4-46 కు.

బ॥ త్రయోదశి ఆగస్టు 28 శనివారం శ॥ త్ర రా 9-18 పున్య రా 8-42 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ ఏకాదశి

గురువారము

కట్టెలకు అవస్థలు

చెన్నపట్నమున వంటచెరకు కొరకు ప్రజల అవస్థలు మరల అధికమైనవి. నగరమునందే దుకాణమును వెదకినను, సరుకు కట్టెలు అసలే కనుపించుట లేదు. అడపా కట్టెలు కొన్ని దుకాణములయందు కనుపించుచున్నవి గాని, పచ్చిగనుండుటచే అవి వెంటనే ఉపయోగించుకొనుట కుపయోగపడుకున్నవి. అధికారు లిటీవల కొన్ని ప్రదేశములలో కంట్రోలు ధరలకు కట్టెల విక్రయించుటకు దుకాణముల నేర్పరచిరిగాని, చాల ప్రదేశములలో నివి సరుకు లేక, పదిదినములకు పైగా మూసియే యున్నవి. ఈ దుకాణముల కపుడపుడు స్వల్పముగ కొంత సరకు వచ్చినను అచట గంటలకొలది కనిపెట్టుకొని యుండు వందల కొలది ప్రజలలో, ఏ కొలదిమందికో సర్దు సరికే అయిపోవు చుండుటచే మిగిలిన వారందరు రిక్తహస్తములతో వెడలి పోవవలసి వచ్చుచున్నది. నగరమున బియ్యము లభించుచున్నవిగాని, దానిని వచనమొనర్చుకొనుటకు వంటచెరకు లభింపక ప్రజలు పడుచున్న చిక్కుల కంతు లేదు.

నగరమునం దిట్టి పరిస్థితులు కొన్ని నెలలుగా వ్యాపించియున్నను గూడ అధికారులీ సమస్యను నివారింపజాలకపోవుట వింతగ నున్నది. ప్రభుత్వమువారీ విషయమై విచారణ యొనర్చి సూచనల గావించుటకు ప్రత్యేకాధికారి నొకరిని నియమించియుండిరి. విచారణను ముగించి అతడొక నివేదికను సమర్పించి నటులనూడ దెలియుచున్నది. కాని, దానిని పురస్కరించుకొని యెట్టి చర్యయు గాని అధికారులు నిర్ణయించుకొని నటుల గనుపించదు. చెన్నపట్టణమునకు, వంటచెరకు చిత్తూరు, చెంగల్పట్టు, దక్షిణార్కాటు జిల్లాలనుండి వచ్చుచుండెడిది. ఇటీవల పైనికాఖ్యతలకొరకు ప్రాంతములలో వంటచెరకు సరకు కొంత గిరాకి యేర్పడినను,— అచటి సరుకు సన్నగిల్లెనని గాని, ఆ కారణముచే ప్రజలకు సరుకు లభింపదని గాని చెప్పుటకు వీలు లేదు. నేటికిని నగరమునందలి వంటచెరకు దుకాణదారులీ ప్రాంతములనుండి, బాజులరూపమున సరుకు కర్రలను తెప్పించి టన్ను 1-కి రు 30, 35 ల చొప్పున విక్రయించుచున్నారు. విధిలేక కొంద రంత ధరపెట్టి సరుకు కొనుచున్నారు. కాని ప్రజాసామాన్యమునకు మాత్ర మీ హెచ్చు ధరలు దుర్భరముగ నున్నవి. అందుచే, అధికారులు ఇతర రకముల కట్టెలనైనను తెప్పించి సరన మగు ధరలకు ప్రజల కందజేయుటవసరము. అధికారులు ఏమాత్రము శ్రద్ధ వహించినను ఇది కష్టముగాదు. చిత్తూరుజిల్లాయందు విస్తారమగు అడవులు గలవు. వానిని సరిగ నుపయోగించుకొనిన యెడల, చెన్నపట్టణమునకును, ఇరుగు పొరుగు పట్టణములకును కావలసిన సరకంతయు నచటనే సంపాదింపవచ్చును.

చిత్తూరు ప్రాంతములనుండి రైల్వే రవాణా సౌకర్యములు చాలని యెడల, మదరాసు కలెక్టరు సూచించినటుల కృష్ణా, గోదావరి జిల్లాలనుండియు తూర్పు కోస్తాయం దితర ప్రాంతముల నుండియు దిగుమతి చేయవచ్చును. బందరు, కాకినాడ మొదలగు రేవులయందు అనేక ఓడలు, వందలకొలది పడవలు గలవు. వానిని వంటచెరకును రవాణాచేసుకొనుట కుపయోగించుకొనుట కాటంక ముండదు. రైల్వేలపై రవాణాకంటె నిది తక్కువ వ్యయకరము. అందుచే సరన మగు వెలలకు వంటచెరకును నగరవాసుల కందచేయుట కిది చాలవరకు తోడ్పడు ననుటకు సందియ ములేదు. అధికారు లీపద్ధతిని ఇదివరకే యెందు కనుసరింప లేదో దురూహ్యముగ నున్నది. వీనిలో ప్రభుత్వమువారే పద్ధతి ననుసరించినను, నగరమునందిపు డేర్పడియున్న వంటచెరకు యెద్దడిని తొలగించుటకు వెంటనే పూనుకొనవలసియున్నది.

క్రిప్సు మల్లీ రాయబారం జరపాలి

సి. రాజగోపాలాచారిగారి పునః ప్రకటన

మదరాసు, ఆగస్టు 26:— సి. రాజగోపాలాచారి గారు నిన్న ఈలాగు ఒక ప్రకటన చేశారు:—

"ఇండియాలో ప్రజలకందరికిన్నీ యిప్పుడు కార్యవైఫల్యంవల్ల అత్యధికమైన ఆగ్రహం కలిగింది. అందుచేత బ్రిటిషు ప్రభుత్వమువారి సద్భావము పైన ఆధారపడి యెవరయేలాటి సూచనను చేసినా దానిని ప్రజలందరును అధికమైన ఉత్సాహముతో ఆమోదించడం యిప్పుడు బాదాపుగా అసంభవంగానే వుంది. అటువంటి సూచన సమర్పించి ప్రస్తుతస్థితిలో ప్రజాభిప్రాయము ప్రతికూలంగా వుండెడం కూడా సహజమే కాని యిండియా సమస్యను అనుకూలంగా పరిష్కరించడానికి తాను చేసిన సూచనయే రాజమార్గ మన్న విషయములో తనకు లేశమైనా సంశయము లేదని సి. ఆర్. గారు యీ వారం చెప్పారు. కాంగ్రెసు నాయకులకున్న సర్ స్టాఫర్డు క్రిప్సు గారికిన్నీ 1942 ఏప్రిలు నెలలో రాయబారాలు జరిగాయి. అవి ఆ నెల 12 వ తేదీని ఆగిపోయాయి. అవి ఆనాడు యెక్కడ ఆగిపోయాయో అక్కడి నుంచిన్నీ మల్లీ ప్రారంభించవలెను. ఏ ప్రయత్నము నిష్ఫలమని అప్పుడు క్రిప్సుగారు తలిచారో ఆ ప్రయత్నమును అంతర్జాతీయ సాహచర్యకారకు కొనసాగించుటకు మహత్తమైన ప్రయత్నమును మల్లీ యిప్పుడు చేయవలెను. నేరారోపణలు దూషణలు మొదలగునాటిని మిక్కిలి లోతుగా పాతిపెట్టవలెను. కొత్త ప్రకరణమును ప్రారంభించవలెను" అని యిదివరకు సి. ఆర్. గారు సూచించారు. యిప్పుడు ఇంగ్లాండులోను యిండియాలోను కూడా ప్రముఖులందరును దీనిని గుర్తించి మిక్కిలి శ్రద్ధగా ఆలోచించవలెనన్నీ ప్రస్తుత స్థితిలో యీ ప్రయత్నమును మిత్రమండలిలోని అన్ని దేశాలవారును ఆమోదిస్తారని తాను గట్టిగా నమ్ముతానన్నీ తాను నేడు చేసిన ప్రకటనలో సి. ఆర్. గారు చెప్పారు.

కలకత్తాలో క్షుద్బాధితులు

కలకత్తా, ఆగస్టు 26:— శరీరమంతా పూర్తిగా కుచించిపోయిన మనుష్యరూపములతో నిన్న కలకత్తాలో వీధులలో కనపడ్డారు. తిండిలేక పోవడంవల్లనే వీరు చనిపోయివుంటారు. తిండిలేకపోవడంవల్ల అస్థిపంజరాలవలె వున్న స్త్రీలున్నూ పురుషులును పిల్లలున్నూ మిక్కిలి హెచ్చుమంది ఆహారంకోసం వీధులలో తిరుగుచున్నారు.

ఈ వారం 26 మందిని ఆసుపత్రులలో చేర్చారు. వెహలా ఏ. ఆర్. పి. ఆసుపత్రిలోవున్న యీ రకం మనుష్యులలో ఆరుగురు యీవారం చనిపోయిరి. తా ఆసుపత్రినుంచి యీ వారం 17 మందిని పంపేశారు.

భారతయువకులకు వైమానికశిక్షణ

మద్రాసు యునివర్సిటి తరగతుల ప్రారంభోత్సవము

గవర్నరు ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 26:— మదరాసు గవర్నరు గౌ॥ సర్ ఆర్థర్ హోప్ గారు మదరాసు యూనివర్సిటీ వైమానిక శిక్షణ తరగతి ప్రారంభోత్సవమును ఈ దినం ఉదయం సెనేటుభవనమున జరిపారు. అనేకమంది పురప్రముఖులు విద్యాక్షేత్రములు, విద్యార్థులు సభకు విచ్చేసిరి.

ఏర్ మార్షలు సర్ గైగెరాడ్ గారు కూడా హాజరైరి.

వైస్ ఛాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియారుగారు గవర్నరుగారికి యితరులకు మనఃపూర్వక స్వాగతం దెలుపుతూ ఇండియా ప్రభుత్వంవారి సూచన అనుసరించియు, అంతర్విశ్వవిద్యాలయ బోర్డు సిఫార్సునూ మదరాసు యూనివర్సిటీవారు వైమానిక శిక్షణ కోర్సును ఏర్పాటు చేయుటకు కీలైనదనియు గత ఏప్రిలులోనే యీ తరగతి ప్రారంభించవలసి యుండియు కొన్ని కారణాలవల్ల యింతవరకు వాయిదా వేయబడెననియు తెలిపిరి. భారతీయ విద్యార్థులు వైమానిక శిక్షణ బడయుటకు యీ తరగతి మంచి అవకాశ మొసగుతున్నదనియు యిందు తగు తర్ఫీదు పొందేవారికి ప్రస్తుత యుద్ధమందే గాక యుద్ధానంతరం శాంతి సమయములో కూడా వారి అభివృద్ధికి విశేష అవకాశములుండగలవనియు నుడివిరి. ఇపుడు యూనివర్సిటీ ప్రారంభించిన తరగతి 16 మంది విద్యార్థులతో ఇంజనీరింగు కళాశాలలో నిర్వహింపబడుచున్నదనియు, ఈ శిక్షణమున కృతార్థులగువారికి వైమానిక ఇంజనీరింగులో డిగ్రీ అబ్బునని యుం చెప్పి గవర్నరుగారిని వైమానిక శిక్షణకోర్సు ప్రారంభోత్సవం జరుపమని కోరుతూ ఈ విషయమై మదరాసు ప్రభుత్వము చూపిన సహాయ్యమునకు కృతజ్ఞతను తెలిపిరి.

గవర్నరుగారి ప్రసంగం

మదరాసు గవర్నరు సర్. ఆర్థరుహోప్ గారు యూనివర్సిటీ వైమానిక శిక్షణ తరగతి ప్రారంభోత్సవము జరుపుతూ యుద్ధంలో యిటీవల మిత్రదేశాలకు విజయపరంపరలు కలుగుచున్నందున యుద్ధము త్వరలో ముగియునే ఆశతోనుండుట పొరపాటనియు అది బహుకాలదీర్ఘకాలమే సాగవచ్చునని యు అట్టి సందర్భమునకు మనము సుశిక్షితులై సర్వసిద్ధముగా నుండవలెననియు దలిపిరి. భారతీయ యువకులకు వైమానికశిక్షణ దేశసేవకు మంచి అవకాశము లొసగునని యు, యుద్ధానంతరముకూడా యీ దశలో గల వారికి వృత్తి అవకాశాలు ఉండకపోవుననియు, సివిలు వైమానికశాఖను విశేషముగా భారతదేశమున అభివృద్ధిచేయుటకు తగు అవకాశమున్నదనియు భారతీయులు అధిక సంఖ్యాకులుగా వైమానికశిక్షణము బడయుటకు ముందురావలెననియు కోరుతూ యూనివర్సిటీ వైమానిక శిక్షణతరగతి ప్రారంభ మొనర్చుటకు తన్ను ఆహ్వానించినందుకు వందనములు దెలిపిరి. యూనివర్సిటీ వైమానికశిక్షణతరగతికి వలయు సహాయ్యము మదరాసు ప్రభుత్వము చేయగలదనికూడా నుడివిరి.

ఏర్ మార్షలు గైగెరాడ్ గారు వైమానిక దళములో చేరే భారతీయులకు గల అవకాశాలు సౌకర్యాలు వివరించి వారట్టి శిక్షణము పొందవలెనో ఏవిధముగా వ్యవహరించుకోవలెనో దెలిపిరి.

మదరాసులో వంటచెరకు సప్లయి

మదరాసునగరానికి వంటచెరకు సప్లయి చేయించుటకు కలక్టరుగారు తగుప్రయత్నములు చేయుచున్నారు. నగరంలోని కట్టెలవర్తకులందరిని, ఎవరికెట్టి రవాణాసౌకర్యములు కావలెనో తమకు తెలుపగోరిరి. వారి అవసరముల తెలిసిన పిమ్మట రైల్వే కంపెనీలకు వ్రాసి వాగనులు యేర్పాటు చేయ ప్రయత్నింతురు. కాకినాడ మచిలీపట్నం లేవులనుండి సముద్రమార్గాన్న కట్టెలు తెప్పించుటకుగూడ ప్రయత్నించుచున్నారు. ప్రస్తుతం స్టీమరులు లభించుచున్నవి. కనుక యీ మార్గాన యెక్కువ చవుగనుండునని ఎంచబడుచున్నది. వర్తకులకద్ద సమాచారం తెలిసినపిమ్మట ఆయా శాఖవారికి రాసి, తగినంతసరకు విరామం లేకుండా దినుసుతి చేయగలరు. ఇకముందు చవుకకట్టెలు లభించుట కష్టమగును. అయినప్పటికి విరివిగ లభించగలదు.

ప్రస్తుతం మదరాసులో వంటచెరకు చాలకపోలేదనియు, ఉన్నది సరిగా అన్నిడిపోలకు పంచబడుటలేదనియు, యీ పంపకం యేర్పాటులు సరిచేయుటకు ఉద్యోగుల శిబ్బంది యెక్కువచేయబడునని యు తెలియుచున్నది.

స్వాతంత్ర్యం జాతి జన్మహక్కు

(1 వ పేజి తరువాయి)

ధనమును సేకరించుటమాత్రమే గాక మన విజ్ఞానధనమును వారికి పంచిపెట్టు వాంఛగూడ కలిగినది. మనదేశములో నూతన విజ్ఞాన వికాసము కలిగినది. ఈ నాటకములో విశ్వవిద్యాలయములు కేవలము ప్రేక్షకులుగా మాత్రముండవీలులేదు అవి ఈఉద్యమములలో పాల్గొనవలెను, ఉద్యమాశయములను స్పష్టము చేసి, బలపరచవలెను. జాతీయ జీవనమునందును, విజ్ఞానమునందును విశ్వవిద్యాలయమొక అంగము. ఇతర దేశములయందలి విశ్వవిద్యాలయములు ప్రజల హృదయములను, ఆత్మలను వికసింపజేసి తమ పరమధర్మమును నిర్వర్తించుచున్నవి. మన విశ్వవిద్యాలయములు గూడ నిట్టులే యుండవలెను.

నూతనప్రపంచవ్యవస్థ స్వరూపము

యుద్ధానంతరము మీ రెదుర్కొనవలసిన సమస్య లెట్టివో తెలిసికొనదగియున్నది పూర్వవ్యవస్థవలె నూతనవ్యవస్థయు నాగరికత, విజ్ఞానము, శీలము అను మూడు స్తంభములపై నాధారపడియుండును. "ఊర్ధ్వమూల మధశ్శాఖమశ్వత్థం ప్రాహుర్వ్యయం," అను వాక్యమొక ఉపనిషత్తులో నున్నది. స్వర్గమునందు మూలముగల ఈ మహావృక్షము శాఖోపశాఖలతో భూలోకమువైపు ప్రసరించుచున్నది. ఈ వృక్షము నూతన వ్యవస్థకు చిహ్నము. ఈ కొత్త వ్యవస్థలో పూర్వవ్యవస్థ తల్లక్రింగులనును, ప్రపంచమంతయు ఒక్కకుటుంబమనుభావముతో ప్రారంభించి, జాతి, సంఘము, వ్యక్తియను భావములకు దిగుదుము. ప్రపంచమునందలి మానవులందరు ఒక్కకుటుంబమను భావము మనజీవితములో ప్రధానవిషయముగా చేసికొనవలెను. ఇట్లు చేసినప్పుడే పూర్వవ్యవస్థకు కలిగిన ఉపద్రవములు ఈ వ్యవస్థకు కలుగకుండ బోవును.

వివిధ సంఘములు పోటీపడుచుండుటవలనను, అన్యదేశములను అపహరింపజూచుటవల్లను, యితరులను కొల్లగొట్టి ద్రవ్యమార్జింపజూచుచుండుటవల్లను యీ కాలమున యిన్ని కష్టములు కలుగుచున్నవి. అభివృద్ధివలన కల్గినలాభములను మానవకోటికంతటికిని సమర్పింపక స్వలాభమునకై వినియోగించుకొనజూచుటవలన ప్రస్తుతి కాలమున యిన్ని కష్టములు కలుగుచున్నవి. మానవులందరు ఒక్కకుటుంబమనుభావమును మనమునందిడుకొని వివిధ దేశముల వ్యవస్థను ఈ సిద్ధాంతముపై నిర్మించుటయే ఇందుకు ప్రతిక్రియ. మన మతసమస్యలు జాతీయసమస్యకు లోబడియుండవలెను. ఇట్లు చేసినప్పుడే యుద్ధములు లేకుండ ప్రపంచములో శాంతిసౌఖ్యము నెలకొనును.

అట్లాంటిక్ ఛార్టరును మనకు వర్తింపజేయవలెను

భారతదేశ సాంఘిక, రాజకీయవ్యవస్థను ప్రపంచవ్యవస్థకనుగుణముగా చేయవలసినచో తమముక్తి తాము సాధించుకొనుటకు భారతీయులకు స్వాతంత్ర్యముండవలెను. కనుక మానవులయొక్క స్వాతంత్ర్యమును, హక్కులను నిర్వచించి ఛార్టరును యెట్టి మినహాయింపులను లేకుండా భారతదేశమున వర్తింపజేయుట అత్యవసరము. ఉద్యోగులును, ఉన్నతాశయపూరితులును అనువారు అధికారమునం దున్నప్పుడే యిది సాధ్యమగును. అధికారులు ఉదారాశయపూరితులుగా నుండురని నమ్ముచున్నాను. యుద్ధానంతరము స్వాతంత్ర్యము ఒక దేశము మరియొక దేశమునకు ప్రసాదించువరముగా నుండరాదు. ప్రతిజాతి జన్మహక్కుగా నుండవలెను.

దేశములో విభేదములు

భారతదేశ సమస్యలను పరిష్కరించుటకు మనము ఉత్తమ రాజనీతి పరిజ్ఞానము చూపవలసియుండును. భారతదేశములో మనము ఏకజాతియగుటకింకను ప్రయత్నించుచున్నాము. హిందూ ముహమ్మదీయ విభేదములు అవర్ణనవర్ణ భేదములు ఐకమత్యమునకు ప్రతిబంధకములు. పశ్చిమమునుండి దినుసుతియైన తరగతి భేదములు వర్ణభేదములు శాస్త్రజ్ఞానమును సంపాదించుటకు ప్రతిబంధకములను మూఢవిశ్వాసములు మన సత్వరాభివృద్ధి కాటంకములుగా నున్నవి. ఈ సమస్యలను పట్టుదలతో పెదుర్కొన్నగాని సంఘములో తీవ్రమగు మార్పులు చేయుటకు సిద్ధముగానున్నగాని ప్రపంచమంతయు ఒక్క సంఘమను భావమునకు మీరు అనుగుణముగా ప్రవర్తింపజాలరు.

చిత్తూరునుండి చింతపండు

మద్రాసు, ఆగస్టు 26:— చిత్తూరుజిల్లానుండి 20000 మనుగుల చింతపండు మదరాసునకు తెప్పించుటకు సివిలు సప్లయిసు కమిషనరు అనుమతినిచ్చెను. కావున మదరాసువర్తకులు యెంత కంత దినుసుతి చేయదలచిరో తనకు దరఖాస్తు పెట్టుకొనవలెనని మదరాసుకలెక్టరు ప్రకటించెను.

ఇటలీ ప్రభుత్వంలో కొత్తమార్పులు తప్పవు

రోములో జర్మను పటాలముల ప్రవేశం

లండను, ఆగస్టు 25:— నేడు ఆల్జీయర్సు రేడియో యిట్లు ప్రకటించెను:—

ఈక్రిందిది వాషింగ్టనునగరమునుండి తెలియవచ్చినది. ముసోలీనియొక్క అధికారపరిత్యాగమువంటి వింత విపరీతమైన ప్రభుత్వాధికారపు మార్పులు త్వరలోనే ఇటలీనుండి ప్రకటితమగును. ప్రధమాగ్రశ్రేణి జర్మనుసేనలు కొన్ని ముఖ్యమైనవి రోము నగరంలో ప్రవేశించెను.

ఫ్రాంకో - హిటారు సంభాషణ

స్పెయిను రాయబారవర్గ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 25:— స్పెయిను బ్రిటనుదేశాల మధ్యగల పరస్పర అనుకూల్యమును సద్భావమును కొనసాగించుటకు సర్వవిధములా యత్నించే విషయమై జనరలు ఫ్రాంకోగారును క్రిటీషు రాయబారి సర్ సామ్యూలు హోరుగారును యిటీవల కలుసుకొన్నప్పుడు మాట్లాడారని స్పెయినురాయబార కార్యాలయము యీవారం ప్రకటించెను.

సమ్నరువెల్సు రాజీనామా

హాల్‌గారి ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 25:— అమెరికా కార్యదర్శి కార్డెల్ హాల్‌గారీవారం పత్రికాప్రతినిధులసభలో మాట్లాడుతూ యితరులు సూచించినట్లు తానుగాని లేదా సహాయ్యకార్యదర్శి సమ్నరువెల్సుగాని ఉద్యోగం వదిలితీరాలని రూజువెల్టుగారితో ఎన్నడూ చెప్పలేదనీ తెలిపిరి. వెల్సును తొలగించమని హాల్‌గారు రూజువెల్టుగారిని నిర్బంధించినట్లు వదంతి ప్రబలినందున హాల్‌గారీ ప్రకటన చేశారు. మాస్కోతో రాజ్యాంగ వ్యవహారాలకు సంబంధించే రాయబారాలు జరిపే నిమిత్తము వెల్సుగారిని పంపి ఉభయులకు సమాధానము చేకూర్చుటకు రూజువెల్టుగారు ప్రయత్నించినట్లు కూడా సమాచారము తెలుస్తున్నది. అట్టి ఏర్పాటుకు హాల్‌గారు వారి పక్షమువారు అంగీకరించారుగాని సమ్నరువెల్సుగారు సమ్మతించలేదు.

రోము అరక్షిత నగరమేనా?

ఇంకా సమాలోచన జరుగుచున్నది

వాషింగ్టన్, ఆగస్టు 26:— అమెరికా విదేశాంగమంత్రి యగు కార్డెలు హాల్లుగారు రిట్లు చెప్పిరి:—

రోమునగరాన్ని అరక్షిత నగరంగా నిర్ణయించే విషయంలో రోమను కాతలిక్కు క్రైస్తవ జగద్గురు ప్రీకమైన వాటికనులోని పీఠాధిపతులతో కొంత చర్చ జరిగినది. కాని యింకా పర్యవసానం యేమిన్ని నిర్ధారణగా తేలలేదు.

బర్లిను వైమరల విమానదాడి

లండను, ఆగస్టు 26:— గతరాత్రి బ్రిటిషువిమానాలు తిరిగి బర్లిను పై బాంబులు వేసెను.

గత సోమవారంరాత్రి తీవ్రంగా బర్లిను మీద బాంబులను వేసియుండెను. ఆనాటి విమానదాడివల్ల కలిగిన అగ్నిజ్వాలలు ఇంకను మండుచునేయుండెను. తిరిగి మంగళవారంనాడుకూడా బ్రిటిషువిమానాలు బర్లిను మీదకు దాడివెడలగా బర్లినులో హెచ్చు రికనాదములు చేయబడెను. బర్లిను నగరవాసులు కరణ్యములలోదాగి గజగజలాడిరి. ఈ విమానదాడులవల్ల బర్లిను ప్రజలకు గుండె లదిరిపోవుచున్నది, అధైర్యం ఎక్కువగుచున్నది. తిరిగి తిరిగి బ్రిటిషువారి మిస్కిట్టో బాంబర్లు ప్రతిరాత్రియును బర్లిను మీదకు రావడంవల్ల బర్లిను ప్రజలు భీయకంపితులగుచున్నారు.

రూజువెల్టు పీడ్కోలు

అట్టావా, ఆగస్టు 26:— కెనడాలోని అట్టావా నగరమునుంచి రూజువెల్టుగారు నిటి రాత్రి అమెరికా సంయుక్త రాష్ట్రములకు పయనమై వెళ్లిరి. రైలుస్టేషనువరకు కెనడా ప్రధాని యగు మెకంజీకింగుగారును, కెనడా గవర్నరు జనరలును ఉట్లోను ప్రభువున్నకట్టి పీడ్కోలొసంగిరి.

మదరాసు రేషనింగు ఆఫీసర్లు

మదరాసు, ఆగస్టు 26:— మదరాసులో నియమింపబడిన అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులకు ఆయా సర్కిల్సులలో ఏ ప్రాంతాలందు అధికారం గలదో వారి ఆఫీసులు ఎక్కడనుండునో యీ క్రింద తెలుపబడినది:—

1. సర్కిలు— డబ్ల్యు. ఆర్. కదిరీసేను, ముదల్యారు రాయపురం, తండియారుపేటై, చాకలిపేట నెం. 283-284 తిరువత్తూరు హైరోడు.

2 సర్కిలు — ఎ. రహిమానుఖాను, మహమ్మదుహుస్సేను గార్లు — జార్జిటవును, పాల్కాటవును, ప్రాత తాలూకా ఆఫీసు, ఫస్టులైను బీచి.

3 సర్కిలు — టి. రామయ్యనూరి — పెరంబూరు, ఉత్తర చూళయి, 4 వస్సు రోడు పెరంబూరు.

4 వ సర్కిలు- ఎం. జె. జాకూబు, డి. రామచంద్రరావుగార్లు- దక్షిణ చూళయి, కిల్పాకు, పెరియమెట్టి, వేపేరీ-46, పరకువాకం హైరోడు.

5 వ సర్కిలు- టి. ఇ. త్యాగరాజపిళ్లై, ఎస్. యు. పరశురామ నాయకుగార్లు- పంతాద్రిపేట, ఎగ్మూరు, నుంగంబాకం- 2/57 పూనమల్లి హైరోడు, ఎగ్మూరు.

6 వ సర్కిలు-ఆర్. శ్రీరంగాచారి పేకు దావూదుగార్లు - చిపాకు ట్రిప్లికేను, రాయపేట-శ్రీరాము బిల్డింగ్సు, 56 మాంటురోడు.

7 వ సర్కిలు- సి. ఎస్. భవానిశంకరు, జె. వెంకయ్యగార్లు - మైలాపూరు త్యాగరాయనగరం, తేనంపేట, కృష్ణంపేట-సీతావిలాసు 2/93 రాయపేట హైరోడు, లజంక్షను.

పి. రంగరావు, ఎం. సత్యరామయ్యగార్లు శ్రీరామ బిల్డింగ్సు కేంద్ర కార్యాలయమున పనిచేయుదురు.

ఇండ్లు లేనివారికి రేషనింగు కార్డులు

నిన్నటిసరికి 1,96,000 గృహస్తులకు మదరాసు నగరంలో రేషను కార్డులు యివ్వబడెను. నిన్నరాత్రి మదరాసు నగరంలో యిండ్లులేక అరుసులమీద రోడ్డు ప్రక్కను పండుకొనియుండు పేద కూలిజనమును పోలీసుస్టేషనులకు రప్పించి రేషనుకార్డులు యివ్వబడెను. రేషనింగు ఆఫీసరు ఇ. డి. సెల్వనాయగంగారు నిన్నరాత్రి కొన్ని తావులకుబోయి కార్డులు పంచుట స్వయంగా తనిఖీచేసిరి. ఇండ్లు లేనివారు సుమారు 20 లేక 25 వేలున్నారని తెలియుచున్నది. చిన్నగాండ్రు అడుగుతేనే కార్డులు యిచ్చిరి. బయటవూర్లనుండి చిన్నగాండ్రు నగరంలోనికి యీ కార్డులకొరకై రాకుండా తగుశ్రద్ధ వహించబడెను.

మదరాసులో పనిచేయుచు మునిసిపలు పరిహద్దుల వెలుపల నివాసముండువారికి చంగల్పట్టుబిల్లా కలక్టరు రేషనుకార్డులు యిచ్చుటకు యేర్పాటుచేయుచున్నారని తెలియుచున్నది.

మద్రాసులో 1,96,000 కార్డులు పంచారు

మద్రాసు ఎ. ఆర్. పి. చీఫ్‌వార్డెన్ ఇల్లా వ్రాస్తున్నారు. రేషనుకార్డుల పంపకంలో ప్రజలు చూపించినసహకారం ప్రశంసనీయం. ఇంతవరకు ఇండ్లకు 1,96,000 రేషనుకార్డులు పంచడమైనది. లైటింగ్ స్కీములాగానే రేషనింగ్ స్కీముగూడా చక్కగా సాగటానికి ప్రజలసహకారం అవసరం.

టి. భాస్కరరావునాయుడు ఐ. సి. ఎస్.

మదరాసు కలెక్టరుగ నుండిన టి. భాస్కరరావునాయుడుగారికి మరో మూడు వారాలు సెల వొసంగబడెను. సెప్టెంబరు ఆఖరున సెలవుకుండి రాగానే వీరు తిరిగి మదరాసు కలెక్టరుగ నియమింపబడిరి.

ఆపుడు ఎ. ఆర్. సి. వెస్టులేకుగారు చిత్తూరు కలెక్టరుగ మార్చబడుదురు.

రివెన్యూబోర్డు రివ సభ్యుడు

మదరాసు ప్రభుత్వంవారు రివెన్యూబోర్డునందు రివ సభ్యుని స్థానమును ఏర్పాటు చేసిరి. యుద్ధానంతర కార్యవిధాన, మోటారు ట్రాంసుపోర్టు కంట్రోలు శాఖలు నిర్వహింతురు. రివ క్రొత్త సభ్యునిగ సి. హెచ్. మాస్టరు మనుగారు నియమింపబడిరి.

స్కాటు బ్రవు నుగారు 10 రోజులు శిలీకి అ. భా. ఆహార సంఘ సభ్యులుగ త్వరలో పోవనున్నారు. వారు మరలివచ్చి నపిమ్మట వెలరోజులు సెలవుపై వెళలెదరు. వారి సెలవులో మాస్టరుమనుగారు సివిలు సప్లయిసు కమిషనరుగ పనిచేయుదురు. స్కాటుబ

కడప పురపాలకసంఘం

ఆరోగ్యశాఖ పరిపాలన పట్ల సభ్యుల అసంతృప్తి

(స్వకీయవిలేఖరి)

కడప, ఆగస్టు 23:—

"శాఖలవినంత నిబ్బందియుండియు, ఆరోగ్యశాఖవారి చక్కని పరామర్శ లేనందువలనను, ఆరోగ్యశాఖకు, ఇతర శాఖలకోటి వారికి సఖ్యత లేనందువలనను ఈ పట్టణము యొక్క ఆరోగ్య నియమములు క్షీణించుట విచారకరము" అను వ్యాఖ్యానముతో మొన్నటిదినము చేర్‌మెన్ గారైన రావుసాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతను కూడిన మునిసిపల్ సమావేశములో 1942-43 సంవత్సరపు పరిపాలనా నివేదిక ఆమోదింపబడెను.

కౌన్సిలర్లు ఎల్లరు ఆరోగ్యశాఖ యెడల అసంతృప్తి వెలిబుచ్చిరి. సరియైన ముఖ్యశాఖలు లేనందువలనను, ఈ పట్టణము చీకటి ఈనెలకు ఉత్పత్తిస్థానముగా పరిణమించినది. ఆరోగ్యశాఖపై ఈ సంవత్సరము రు 30164/- వెచ్చింపబడెను. 1000 ప్రజలకు రు 1067 వంతున ఖర్చుచేయబడెను. నివేదికలో కనబడిన మరుగుదొడ్ల సంఖ్య తప్పు అని శ్రీ. శ్రీనివాసాచార్యులుగారు తెలిపిరి. ఈ మునిసిపాలిటీకి ఈ సంవత్సరములో రు 215588 ఆదాయమున్న ఖర్చు రు 204970/- పెట్టబడెను.

సెకండరీ విద్యపై అభిప్రాయ మెయనుచూ 4 బ్లాకులలో 22 సెక్షన్లు గలిగిన ఉన్నతపాఠశాలయొక్క తనిఖీ పని చాల తృప్తిగాయున్నది. ప్రవేశపరీక్షలో మంచి ఫలితములు చేకూరుటకై ఆరవ ఫారము విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడును, సహోపాధ్యాయులును ఎక్కువ పట్టుదలతో విద్యగరపెదరని ఆశించుచున్నామని నివేదికలో తెలుపబడెను.

శ్రీ॥ శ్రీ॥ విద్యావినోద
వి. కృష్ణస్వామి అయ్యంగారు

స్థానిక సనాతనధర్మసభ కార్యదర్శిగా యుండిన శ్రీ వసం కృష్ణస్వామయ్యగారు వారి 70 సంవత్సరమున ఈయూరనుండు వారిగృహములో పంచత్వమొందిరి. ప్రభుత్వోద్యోగమునుండి విరమించినపిదప వారు సాహిత్యగోష్ఠియందును సనాతన ధర్మ ప్రచారమునందును కాలము గడుపుచుండిరి.

లైఫ్రన్ అనగా నేమో తెలియునా? గొప్ప మూలికా బలవర్ధకౌషధము (Tonic). సమస్త జనులును వాడవచ్చును. జబ్బుపడి యెండుకుపోయిన వారికి యిది అమృతము వంటిది. ఆయుర్దాయమును పొడిగించును.

వెల రు. 2—0—0.

శివ్రన్ అండ్ కో., తణుకు.



పెనుకొండ గగన మహల్ కేసు

ముద్దాయిలు నెపన్నుకు కమిట్ చేయబడిరి

(స్వకీయ విలేఖరి)

పెనుకొండ, ఆగస్టు 21:—

ఈ ఘోరారి గగనమహల్ పై భాగమున నున్న, సూపర్ న్యూమరీ డిప్యూటీ యిన్స్పెక్టరు గారి ఆఫీసుయున్ను, మరియు స్థానికబోర్డు హైస్కూలు హాస్టలుగది (కట్టే సామానులుంచబడియుండిన) యొకటిన్ను, గడచిన ఆక్టోబర్ నెల 20 వ తేదీన తనులెట్టినవారని 1. రామచంద్రయ్య, 2. పి. శేషశయనం, 3. యం. విశ్వేశ్వరయ్య, 4. శెట్టిపల్లి నారాయణరెడ్డి, 5. వంకరకుంట వెంకటరెడ్డి అను వారిపై సెక్షను 436 ఐ. పి. సి. మరియు ఇం. ర. చ 35 (1) ఎ. సెక్షను క్రిందను కేసు పైలుచేయబడెను.

పై కేసును, యీ డివిజన్, డి॥ కలెక్టరుగా నుండిన శ్రీ వి. ఆర్. కృష్ణస్వామిఅయ్యరు యం. ఎ. గారు ఆర్డినెన్సు కేసుగా స్పెషలు మేజిస్ట్రేటు హోదాలో విచారణ సలిపి 1-4-43 వ తేదీ నాడు 3 వ ముద్దాయి యం. విశ్వేశ్వరయ్య 5 వ ముద్దాయి వంకరకుంట వెంకటరెడ్డి అను యిద్దరిని వదలివైచుచూ మిగిలిన 1, 2, 4 వ ముద్దాయిలపై ఛార్జీలు పెట్టియుండిరి.

తరువాత ఫెడరల్ కోర్టు తీర్పుప్రకారము, పై కేసు 3-7-43 నుండి, సి. ఆర్ కేసుగా మరల 1,2,4, ముద్దాయిలపై పునర్ విచారణకు గైకొనబడెను. ఇట్లు సుమారు 10 సెలలుగా విచారణలు జరిగి, నిన్నటిదినం, యీ డివిజన్ జాయింటు మేజిస్ట్రేటు శ్రీ ఎ. యస్. నాయక్ ఐ. సి. యస్. గారు పై తెలిపిన (1) రామచంద్రయ్య, (2) పి. శేషశయనం, (3) శెట్టిపల్లి నారాయణరెడ్డి గార్లను, సెక్షన్ 436 ఐ. పి. సి. క్రింద ఛార్జీపెట్టి సెషన్సుకు, కమిట్ చేయుచూ, ఇం॥ ర॥ చ॥నను సరించి, 35 (1) ఎ. సెక్షను క్రింద ఛార్జీపెట్టిరి.

డిఫెన్సాక్షియు యిక్కడనే విచారింపవలెనని ముద్దాయిలు కోరగా, డిఫెన్సు లిస్టు హాజరుపరచుటకు యీనెల 24 వ తేదీ వాటికి వాయిదా వేయబడినది. ప్రాసిక్యూషన్ పక్షమున, 21 మంది విచారింపబడిరి. శ్రీ కె. జి. వెంకటరావు (ఐ. పి. పి.) గారు ప్రాసిక్యూషన్ పక్షమునను, శ్రీ వార్తకవి రామచంద్రరావు (కడిరి) ముద్దాయి లపక్షమునను వాదించిరి.

మదనపల్లి డివిజనులోని పంటల పరిస్థితులు

రేషనింగు అమలుజరుపుట కేర్పాటులు

(మా విలేఖరుల వద్దనుండి)

మదనపల్లి, ఆగస్టు 23:—

మదనపల్లి సబు కలెక్టరు వ్యవసాయ శాఖవారు రైతులకు ఎఱువు విత్తనముల మూలకముగ రు 18,000 లు అప్పులు ఇచ్చియున్నారు.

ఆహారపు పంటలను విరివిగ పండించుటకు తన ప్రోత్సాహము జరుగుచూ ఉండినదైనప్పటికి ప్రస్తుతము పరిస్థితులు అనుకూలించక పోవుటచే, మదనపల్లి పుంగనూరు తాలూకాలలో పంటలు పూర్తిగ నాశనము అయిపోవుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. వాయల్‌పాడు తాలూకాలో మాత్రము పరిస్థితులు కొంత నయమని చెప్పుచున్నారు.

రేషనింగు

బియ్యం, కిరసనాయిల్‌కు రేషనింగు ఏర్పాటు చేయవలెనను ఉద్దేశముతో ఈ తాలూకాలలో లెక్కలను తయారుచేసి యున్నారు. మొదట గుర్తింపు కార్డులను ఇంటింటికి త్వరలోనే యిస్తారని తెలుస్తూ ఉంది.

బియ్యంనష్టి

చిత్తూరుజిల్లా కలెక్టరుగారు మేనెల కోటా కాబట్టుబియ్యమును విడుదల చేయవలయునని మదనపల్లి రివిన్యూడివిజనల్ ఆఫీసర్ గారికి ఉత్తరువు పంపినారు. మదనపల్లిలో కో-ఆపరేటివ్ స్టోర్సులోనూ నూతనముగ పెట్టబడిన శాలుసు డిపోలద్వారాను రోజు 1 కి పరూటలప్రకారం అమ్ముతారు. పల్లెటూరి వాళ్ళకు తాలూకా ఆఫీసువద్ద రోజు 1 కి 20 మూటలప్రకారం అమ్ముతున్నారు. సబ్ కలెక్టరుగారి ఉత్తరువుపై ఇవ్వడం కో. ఆ స్టోర్సు మెంబర్లకు మాత్రము ఒకొక్క మెంబరుకు 5-8-9 రూపాయలకు 15 శేర్లు ప్రకారం బియ్యము ఇస్తున్నారు. గోధుమలు కడపిండి మొదలగు వానినికూడా విడుదల చేయవలెనని స్టోర్సువారికి కలెక్టరు ఉత్తర్వు చేసి యున్నారని తెలిసినది.

కిరసనాయిల్‌కు ఇబ్బంది

కిరసనాయిల్ అతికష్టముమీద పెద్ద కొమ్ముగోపడి తంటాలుపడి అర్థబుడ్డీ తెచ్చుకోవడానికి వీలుగఉంది. అదిన్నీ ఒకవాడు లభిస్తే యింకొనాడు లభించదు. ఈ అవస్థలు పడలేక కొన్ని కుటుంబములలో వేకశివగ, కాసుగనూనె దీపాలు వెలిగిస్తూ ఉన్నారు.

పశువుల కొరత

ఇంతకుముందు పందలకొలది మదనపల్లి సంతకు అమ్మకానికి వస్తూఉండిన పశువులు నేడు కరువైపోయినాయి. కొన్ని బక్కచిక్కిన జంతువులు వస్తూఉన్నవిగాని వాటి వన్నిటిని కటికవారు కొనుక్కొని పోతూ ఉన్నారు. మొత్తముపైన నేడ్యానికి పశువులు కరవైపోయినవి. చుట్టుపట్ల పల్లెలలో పశువులకు కొరతఅయినందున పట్టణవాసులకు పాలు, పెరుగు, నెయ్యి వాడుకకు తగినంత లభించడములేదు. ఉన్నకొంత సరుకునకు వెల హెచ్చినది.

అనంతపురం బియ్యం వంపకంలో వ్యత్యాసాలు

అనంతపురము, ఆగస్టు 24:—

అనంతపురంలో బియ్యము రేషనింగు ప్రారంభమై నెలయైనది. అప్పటినుండి మంచిరకం బియ్యముదొరకనేలేదు. ఇప్పుడు స్టాపులో ఉన్న 800 బస్తాల మంచిరకం గూడా 100 రూ॥ ల లోతము పైబడిన వారికిని అంతకు అంతస్తు వారికే పర్మిట్లు మూలముగా అందచేయ బడుచుండుటచే ఇతరులకు అది దొరకకపోవడమే కాకపోయినది. మంచిరకమైనదనుకు సాధారణ రకమునకు ఖరీదు లో వ్యత్యాసము గమనింపదగినంతలేదు. వంపకములో ఈ తారతమ్యము వుండరాదని పబ్లిక్ సర్వెంట్సు పాపైనే తరపున ఉపాధ్యాయులును, మరి కొందరు డైరెక్టర్లును జిల్లా కలెక్టరు వారివద్దకు నిన్నటిదినం రాయబారము వెళ్లి తెల్పుకొనిరి. ఇకమీద వచ్చు వంపకంలయు ఒకే విధంగ వుండుననియు అందరికిని ఒకేరకము ప్రాప్తించునని వారు చెప్పి పట్లు తెలియుచున్నది. నాన్ గజెటెడ్ గవర్నమెంటు ఉద్యోగులు ఈ విధం సమావేశమై తమకు కూడ 150 బస్తాల మంచి రకపు బియ్యము అబాటు చేయవలెనని కోరుచు తీర్మానించిరి. ఈ నిమిత్తము రేషనింగు అధికారులతో చెప్పుకొనుటకు ఒక రాయబార మంత్రులకు కూడ తీర్మానింపబడెను.

ఆదవానిలో రేషనింగ్

ఆదవాని, ఆగస్టు 24:—

ఆదవానిలో మునిసిపల్ ఏరియాలో రేషనింగుకార్డులు 12 వ తేదీనుండి సప్లయి చేసిరి. కాని ప్రజలకు తగినంతధాన్యం దొరకుట దుర్లభమనియే స్పష్టమవ. 18 వార్డులకు 36 అంగడిపట్టి దుకాణములు, పప్పు, కొబ్బరి, బెల్లము, పప్పులు, నూనెలు, సప్లయి చేసిరి. పట్టణవాసులకి ధాన్యము దొరకడము చాల చిక్కుగ ఉన్నది.

పిఠాపురం డివిజను గ్రామాల్లో ధాన్యంకొరత

తునిలో బియ్యంకరువు

(మా విలేఖరులవద్దనుండి)

కాకినాడ, ఆగస్టు 19 —

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం డివిజన్ ఉప్పాడ ప్రాంతం 6 గ్రామాలు (ఉప్పాడ, కొత్తపల్లి, ఆమీన్‌బాద, మూలపేట, సుబ్బమ్మపేట) సముద్రప్రాంతాన్నవున్నాయి. జనాభా అన్నీకలిపి రమారమి 20,000. అందులో నూటికి 95 మందివరకు నేపలుపట్టే పల్లీలున్నూ నేతగాండ్రున్నూ.

ఆ సముద్రప్రాంతాన్ని వ్యవసాయ భూమి తక్కువ. ఉన్నదైనా 3 ఏండ్లకొకసారి పండడంలేదు వర్షాలులేక. అసలు పండినపుడే ఆగ్రామాలకి ఆగ్రామాలకు చాలదు. ఇపుడు పైనుండిగూడా బియ్యం సప్లయి లేనందున చాలా క్లిష్టపరిస్థితికి వచ్చింది.

ఉప్పాడలో ఒక రైసుమిల్లు గలదు. 3-8-43 తేదీనుండి గవర్నమెంటు బియ్యం రేటు రు 21-4-0 అమలులోకి వచ్చింది. ఆప్రాంతంలో నాటికి మిల్లువారివద్ద సరకు లేదు. మిల్లు ఛాలరోజులు ఆగిపోయింది. తరువాతను అప్పటినుండి యిప్పటికి 400 ధాన్యం బస్తాలు మాత్రం కమేండీరు చేసిన బాపతు యీమిల్లుకు సప్లయిచేశారు.

రోజూ 80 బియ్యంబస్తాలు పైగా ఆ ప్రాంతానికి కావాలి. అంతా పైనుండే రావాలిగాని అక్కడ ఏమీపండదు. అల్లూరిచోట ప్రజలను పంచుకోమని 10 రోజులకు 200 బియ్యంబస్తా లిస్తే, ఆదేనా రేషనింగు అమలులేనిప్రాంతంలో, సర్దడం ఎంతకష్టం. జనసమర్దంలో కక్కలబలం వున్నవాళ్లే మళ్ళీ మళ్ళీ తెచ్చుకోడం, విత్తంగులు, ముసలివాళ్లు బియ్యందొరకక యీ టికిపోవడం జరుగుతూంది. కొన్నిగ్రామాలకు ఆసలు ఏమీ అందలేదు. దొరకినగ్రామాలలోగూడా అర్భకకుటుంబాలకు బలంలేక పనుకుబడిలేక దొరకలేదు.

ఉప్పాడప్రాంతంలో దొంగమార్కెటులో బియ్యం బస్తా యిపుడు రు 33/- రేటుగూడా అమ్ముతూంది. అదేగా రూపాయికి 6 కేజీలు. ఆ దొంగమార్కెటులో కూడ సరుకు నిల్వవున్నవాళ్లు అమ్ముకోడంగాదు. ఏరోజుకారోజు ఎక్కడినుండో కొంచెం బియ్యం తెచ్చి అక్కడ అమ్ముడం పై రేటుకు.

తునిలో బియ్యం కరువు

తుని, ఆగస్టు 23:—

యిన్నాళ్ళుగూడా ప్రజలు చిల్లరలేక మిక్కిలి బాధపడుచూ యున్నారు. కొంతవరకూ పోస్టుబిళ్లలు 'వలామణి జరుగుచూ నున్నది.

చిల్లరతోబాటు బియ్యంకరవుకూడా యిచ్చట మిక్కిలి దుర్భరముగా యున్నది. గవర్నమెంటువారు ధరలు నిర్ణయించిపెట్టి ఉండి వర్తకులు సరిగా సరకు సరఫరా చేయకపోవుటచేత అనేకమంది ప్రజలు, దుకాణములవద్ద నిరీక్షించి చివరకు బియ్యము కొరకక అశాభంగముతో తిరిగిపోవుచున్నారు. దుకాణములవద్దనుండు జనసమర్దము నిపరీతముగ నున్నది. బియ్యము లేనికారణముచే కొన్ని కుటుంబములు ఉపవాసములు చేయవలసి వచ్చుచున్నట్లు తెలియుచున్నది.

రాయలసీమకు వైద్యసహాయము

నుంతకల్, ఆగస్టు 23:—

వ్యాధులచే పీడింపబడుచున్న రాయలసీమవాసుల స్వాస్థ్యపరిరక్షణకై ఆంధ్రమహాసభతో కలిసి పనిచేయుటకుగాను ఆంధ్రమహాసభవారిచే శాంతను చేయబడిన ఆర్థికసహాయము బహుమతి ఉద్దేశముతో ఆంధ్రవైద్యమండలి అధ్యక్షులైన శ్రీయుత్ వేదాంతరమల వేంకటరామానుజ స్వామిగారు, రాయలసీమ వైద్య దర్శకులైన డా॥ శ్రీకాళచంద్ర శతపథిగారు నేడు 22-8-43 సం॥ ద్యాలలో జరిగిన సమావేశమునకు హాజరై కూటిదినము శ్రీ విజయవాడ రామచంద్రారెడ్డి మున్నగు ప్రముఖులతో సుంటకల్ విచ్చేసిరి. శ్రీ శతపథిగారు, రామానుజస్వామిగారు యిట్టి వైద్యుల తో ప్రజలకు చికిత్స లభ్యమయేలాగు యేర్పాటుల చేయుచున్నారు.

గుడివాడతాలూకా రైతుమహాసభ

గుడివాడ, ఆగస్టు 24:—

పై మహాసభ మద్దాలిగ్రామములో ఈ నెల 21, 22 వ తేదీలలో శ్రీ కంకపాటి రంగారెడ్డి, కొత్తూరి సుబ్బారావుగార్ల అధ్యక్షతను జరిగినది. కాంగ్రెస్సు రాజకీయాలకు రావుగారు పతాకోత్సవము జరిపారు.

గూడూరు

ఆగస్టు 24:—గూడూరు ఆర్యవైశ్యయువజన సంఘమువారు శ్రీ గుండెల్ల సుబ్బరాయులు గుప్తగారి గృహజన్యమగు శ్రీ శ్రీధరుల ఆధ్వర్యాన లక్ష్మీవరసింహుల రోడు గృహములవారి 98 మంది నిర్ధనులకు వస్త్రదానము జరుపుటకుగా నిరపిరి. శ్రీ అప్పారావుగారు, శ్రీ వారి జీవితమును విపులముగా వివరించిరి.

దేశముయొక్క సంపద

దేశప్రజల సముచిత పరిశ్రమవలన గాని దేశము యొక్క భౌతికసంపద దేశక్షేమమున కధికముగా తోడ్పడజాలదు. ఆధునిక యుగమున యదార్థమైన దేశ సౌభాగ్యము దేశీయ పారిశ్రామికాభివృద్ధివలన నిర్ణయమగుచున్నది.

సమమైన ఆర్థిక వ్యవస్థయందు సేద్యము, పరిశ్రమలు, పరస్పరసంయోగమువలన రెండును లాభమును పొందగలవు కనుక భారతీయ పారిశ్రామికోన్నతి భారతీయ సేద్యమునకు మిక్కుటముగ పటిణతి చేకూర్చగలదు.

భారతదేశమునకు ప్రకృతి సిద్ధముగ అర్థ్యమైన సహజసంపదను దేశకల్యాణముకొఱకు వినియోగించు నభిప్రాయము అర్ధ శతాబ్దమునకు పూర్వము శ్రీమతు జంషెడ్జీ టాటాగారికి కలిగెను. ఆయనయు, ఆయన అనుయాయులును నిర్మించిన పరిశ్రమలందు నేడు లక్షకు పైబడిన సంఖ్యగల స్త్రీ పురుషులు వినియోగించబడియున్నారు. ఇంతే గాక ఈ పరిశ్రమలు పురస్కరించుకొని దేశమంతటను అనేక ఇతర పరిశ్రమలు నెలకొనినవి.

పరిశ్రమలే భారతదేశ ఆర్థిక విముక్తికి మార్గము. ఈ విశ్వాసముతోడనే టాటా సంస్థ పని చేయుచున్నది.

బహుళ వ్యాప్తిగల ఈ సంస్థయొక్క నిర్వహణములో కొన్ని ఇంపు శాఖలు కలవు:—

బిరక్ అండ్ స్టీల్ . శీత . హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ . రసాయనికములు . భీమా . ఎయిర్ ట్రాన్స్‌పోర్టేషన్ . వెజిటబుల్ ఆయిల్స్ . పారిశ్రామిక పెట్టుబడులు . హోటల్లు . సిమెంటు . ఎంజినీరింగు . శాస్త్రపరిశోధన.

టాటా సన్స్, లిమిటెడ్

TSL. 4239.

పోలీసుఅధికారి యని చెప్పి నాల్గు వేలు అపహరించుట

ముద్దాయిల అరెస్టు

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల, ఆగస్టు 24:—

దర్శిపాడువాస్తవ్యుడు గడ్డి వెంకయ్య అనువానిని చీరాలపోలీసువారు ఐ. పి. సి 419,420 సెక్షనులక్రింద అరెస్టుచేసి కందుకూరు సబ్ డివిజనల్ మాజిస్ట్రేటువద్ద హాజరుపెట్టుటకు తీసికొనిపోయిరి.

ముద్దాయి సరియిద్దరితో కలసి గతజనవరినెలలో పొదిలికి వెళ్లిరట. ముద్దాయి తాను పొదిలిపోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరనియు, ఇంకొకరు సబ్ ఇన్‌స్పెక్టరనియు చూపి పరిచయమైన కానిస్టేబిల్ అని చెప్పుకొనిన వారు పట్టుకొనబడిరి. సర్కిల్ ఇన్‌స్పెక్టరని చెప్పుకొనినమైకుదాయి చిత్రకళ పరిశీలనలో యుండెను. కాబట్టి పోలీసువారి కోర్కెపై చీరాల పోలీసువారు కేసు పర్యవసానమైన ముఖ్యమైన ముద్దాయిని దర్శిపాడుగ్రామములో యిటీవల అరెస్టుచేసి కందుకూరు పంపిరి.

కాకినాడ

ఆగస్టు 23:—కాకినాడలోనున్న విద్యాసంస్థలన్నిటి కీ. శే. శ్రీ ఆర్. కృష్ణ జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరుకు పెన్షనల్ అసిస్టెంటుగారి గౌరవార్థము మూసివేయబడెను. కృష్ణగారు 21 తేదిని పదవీవిరమణులైరి.

నిడదవోలు

ఆగస్టు 24:—శ్రీ కృష్ణజయంతి నాడు స్వామి నారాయణానంద స్వాములవారు గ్రామస్థులను ప్రోత్సహించి, మరి వారు సుమారు 400 మంది పేదలకు అన్నదానము చేయించిరి.

ఉచితము! ఉచితము!!
ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విట్జర్లాండులో తయారైనవి.
10 సంవత్సరములు గ్యారంటీ.
రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన
మ్యాజిక్ ఉంగరం
ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులభముగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధులను సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం, పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. జేబులో యిది కేవలం అంగరక్షకుడు.
పెద్దరు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-12-0 లు అధికం.
రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12
ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక విజయమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారము అందంగా నుండును. 10 సంవత్సరాల గ్యారంటీ యివ్వబడును.
ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-12-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.
మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-8-B)
EASTERN ARTS ACADEMY,
A. NO. 233, LAHORE.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు. ఆలమూరు. పోస్టు. తూ॥ గోదావరి.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేటలాగు ఉచితము.

గర్భాశయవ్యాధులకు
పీతాంతి
పేరుపొందినరసాయనము
ఏడంట్ల
తడవర్తి వేంకటరత్నం బ్రదర్స్, భీమవరం.

మదరాసు రేడియో

(27-8-1943 శుక్రవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉ 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 జ్ఞానాంబాళ్, సుందరి.

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 1-40 రికార్డులు. 2-5 దిల్లుబా. 2-10 జ్ఞానాంబాళ్, సుందరి. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 యం. జగన్నాథరావు (వీణ) 6-15 రికార్డులు. 7-0 యం. దుర్గాప్రసాద్. 7-45 తమిళమున ప్రసంగం. 8-45 చంద్రసుప్త (తమిళనాటకం) 10-0 నుండి 10-30 యం. దుర్గాప్రసాద్.

(48.78; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 2-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగువార్తలు.

సా. 4-30 నుండి 6-15; 6-30 నుండి 7-0 మదరాసు 1లోవలె. 7-0 యుద్ధవిమర్శ శ్రీ జే బ్రహ్మానందం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(43.78 మీ.) రా. 9-30 రికార్డులు. 10-0 నుండి 10-30 మదరాసు 1 లో వలె

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 26:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎస్టేట్ గడ్డలు గ్రాత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం

,, ,, ,,	84-0-0	87-0-0
,, బజారుధర ,,	87-8-0	88-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి		
చెక్కురకం		స్టాపులేదు
ఎక్స్‌పెల్లర్	164-0-0	165-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-8-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు కర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి రకం		190-0-0

పత్తి

కాన్పూరు	48-15-8	46-5-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 26:— 1-0 గం

పసరసు 1-కి	(బోరు ధర)	51-4-0
పసరసు 1-కి	(బిల్లర ధర)	51-8-0
పెట్లా బంగారు	(తులం)	71-4-0
గోల్డు మోహరు తులము 1-కి		70-8-0
వీసము వెండి తులము 100-కి	(రెడి)	108-8-0
వెండి తులం 1-కి		1-1-0

ఆరోగ్యమందిరము

సర్కసు మైదానము

గవర్నరుపేట — బెజవాడ.

ఈయుద్ధము ముగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరవలేదు. డా॥ ఆరంట లక్ష్మీపతి బి. ఏ., యం బి. బి. యస్. భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్సచేయుదురు. రోగులు నివసించుటకు చక్కని సదుపాయములుగలవు:

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ

లిమిటెడ్.,

48, హారిస్‌రోడ్డు మౌంటురోడ్డు, మద్రాసు

మెనోస్ గర్భస్రావము అయినట్లైతే, బహుప్రాణ పరిణామంవల్ల నిలిచిపోయినా, 6 గంటలలోపల చేస్తుంది. ఖరీదు 2/8. పి. పి. 11. ఇంజక్షనులో లభ్యమగును. విదేశములకు పి. పి. అంగీకరింపబడును.

Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)

126/2, Hazra Rd. Kalighat.

స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, యువ్వన్నీకి, మద్రాసు. పారి అండ్ సన్సు, 93 నైనాప్పాళెం, మద్రాసు.

తగలకు రామబాణం

మనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటకరోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు మాత్రవ్యాధులకు విజాయధనము.

సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని ఆత్తరు సీసా ॥ 8/- వి. పి. అ. 9

పి. శి. ఏ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం పెరి దేపి, నెల్లూరుజిల్లా.

"లివరైట్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

కాశ్మీర్

దగ్గులమోహనివారిణి

కంట్రోలు ఆర్డరువల్ల ప్రజలకు లాభంలేదు

ప్రస్తుతం బజారుధరలకంటె గరిష్ఠ అధికంగ వున్నాయి

చేనేత సంఘ కార్యదర్శి ప్రకటన

(మా విలేఖరులవద్దనుండి)

నిడుజ్రోలు, ఆగస్టు 21:—

భారత ప్రభుత్వంవారి ఆమోదముతో టెక్స్‌టైలు కమిషనరుగారు బట్టలకు, నూలుకు గరిష్ఠధరలను నిర్ణయించుచూ, చేసిన ప్రకటననుగూర్చి, చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ సాధారణ కార్యదర్శి గారైన శ్రీ ప్రగడ కోటయ్యగారు మా విలేఖరితో యిట్లు తెలియపర్చిరి.

భారత ప్రభుత్వంవారు బట్టలు, నూలు గట్రాలకు ఆర్డరును ప్రకటించగానే, ప్రజా సామాన్యమునకు బట్ట దొరకగా చేకూరుటం దిసే ఆశ అందరికి కలిగింది. నూలు సరసంగా లభిస్తుందని, తమ యిబ్బందులు తొలగగలవని చేనేత పారిశ్రామికులు భ్రమపడ్డారు. కాని మిల్లు యజమానులతోను, వర్తకులతోను నింపబడిన టెక్స్‌టైలు కంట్రోలు బోర్డు నియమింపబడగానే కంట్రోలు ఆర్డరు పట్టి బూటకమవుతుందని మా అనుమానాన్ని ప్రకటించాము. ఇటీవల వెలువడినబట్టలు, నూలుగరిష్ఠ ధరలనుచూస్తే, కంట్రోల ఆర్డరులోని బూటకం వెల్లడైంది.

నేటి బజారు వెలలకంటె, నిర్ణయింపబడిన గరిష్ఠధరలు అధికంగా వున్నాయి అంతేగాక, యీ ధరలపైన చిల్లరమొత్తం లో నూటికి 20 వంతులు అదనంగా చేర్చుకోవచ్చునని అనుమతి యివ్వడంలో ప్రభుత్వంవారు ప్రజాసామాన్యం యొక్క శ్రేయస్సును గాని, చేనేతపారిశ్రామికుల యిబ్బందులనుగాని గమనించినట్లు కనబడదు.

బట్టల ధరలు, నూలుధరలు

నిర్ణయించిన ప్రతిధర సాధారణంగా జరగలేదు. ఇప్పటి ప్రతిధర సాధారణంగా చూస్తే నెం 40, 10 పౌనుల పట్టు రు 20-8-0 కంటె హెచ్చు గిట్టదు. ఇట్లాంటిపరిస్థితులలో ఆరకంనూలు పెట్టెకు రు 25-5-6 గరిష్ఠధర నిర్ణయించి, దాని యీదరు 5-1-0 వసూలుకొని అమ్ముకొనేదానికి వర్తకులకవకాశ మిచ్చారు.

ధరలనిర్ణయం మార్చాలి

నూలుధరలు ఎసరుదిగినదుగా వున్నప్పుడు వర్తకులు విపరీతలాభాలనుపొంద కలిగారు. కూర్లధరలు నిలకడగా వున్నప్పుడు, నూలు యెంతమంది వ్యాపారులచేతుల్లో మారినా, పెట్టెకు 0-4-0 లాభంకంటె మించదు. అప్పటికే చేలకు రు 10-0-0 లాభం గిట్టుతూవుంది. ఎంత చిన్నవ్యాపారస్థుడయినా చిల్లరగానే రోజుకు రెండు మూడు చేళ్ల నూలును అమ్ముకొనవుంటాడు. నూలుధరలను నిలకడచేయాలని చెప్పుతూ, చిల్లరమొత్తం మీద 20% లాభాన్ని పొందటానికి వర్తకుల కవకాశ మివ్వడం తగనిపని.

నూలు చేనేతపారిశ్రామికునకు చేరేటప్పటికి వుత్పత్తిధరపై 10% కంటె అదనంగా లాభం తీర్చబడకూడదు. ఈ సూత్రాన్ని ప్రభుత్వం గుర్తుంచుకొని నూలుధరలు తిరిగి నిర్ణయించాలి.

కంట్రోలుబోర్డు పునర్నిర్మాణం

ఇప్పుడైనా ప్రభుత్వంవారు తమపొరబాటును దిద్దుకోవడం అవసరం. టెక్స్‌టైలు కంట్రోలుబోర్డును పునర్నిర్మాణము చేయాలి. చేనేతపారిశ్రామికులకు తగినంత ప్రాతినిధ్యం యివ్వాలి. ప్రజాప్రతినిధులను చేర్చుకోవాలి. వీరి సలహాలను పాటించి మిల్లుబట్టలకు తిరిగి గరిష్ఠధరలను నిర్ణయించాలి. ప్రభుత్వంవారి విషయములో పునర్విచారణచేయుని సందర్భములో ప్రజాసామాన్యానికి ఈ కంట్రోలువల్ల ఎట్టిలాభం గలుగదు.

గుడ్డకరువు తీరదు

ఇంతేగాదు, గుడ్డకరువుకూడా పరిష్కారము కాజాలదు. గత సాలులో రోజుకు 2 మరాలవారిగా పనిచేయించినప్పుడుకూడా భారతదేశంలోని బట్టలమిల్లులు 480 కోట్ల గజాలగుడ్డను మాత్రమే వుత్పత్తిచేయ కలిగినవి. ఈనాటికుడ్డ కరువును తీర్చటానికి చేతిమగ్గాల పనోయం అవసరం. భారతదేశంలో 25 లక్షల చేతిమగ్గాలున్నవి. మగ్గం పాలకు 1600 గజముల గుడ్డను తయారు చేస్తుంది. అంటే మొత్తం చేతిమగ్గాలు 400 కోట్ల గజాల గుడ్డతయారుచేయగలవు. కాని యీ మగ్గాలకు నూలు క్రమమైన వెలలకు అందుబాటులో లేనికారణమున, సంవత్సరములో 8 మాసములు పనిలేకుండా వుండిపోతున్నాయి. అందువల్లనే, గత సాలులో 180 కోట్ల గజాల గుడ్డనుమాత్రమే తయారు చేయ కలిగినవి.

భారతప్రభుత్వంవారి విషయాన్ని గుర్తించి, గుడ్డకరువును తీర్చేనిమిత్తం చేతిమగ్గాలకు నూలు క్రమమైనవెలలకు అందిచ్చే ఏర్పాటు చేయాలి. దీనివ్వారా కోట్లకొలది పారిశ్రామికులకు కడుపునింట చల్లగడమేగాక, 40 కోట్లభారతీయులకు అవసరమైన గుడ్డ సరసమైన వెలలకు లభించుటకు.

అనంతపురంలో లాకాలేజీ స్థాపించవలెను

ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి మహాసభ తీర్మానాలు

గుంటూరు, ఆగస్టు 28:—

నిన్నటిదినం మద్రాసు జాతీయ విద్యార్థి సభ కార్యదర్శి కె. గాయనిమీననుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి మహాసభ ప్రతినిధులు సమావేశమైరి.

తీర్మానాలు

బ్రిటిషు సామ్రాజ్యతత్వంలో మాన్య జీవనందుకు చింతిల్లుచు భారతదేశమునకు స్వాతంత్ర్య మిచ్చి ప్రపంచశాంతి చేకూర్చవలయుననియు తీర్మానం గావింపబడెను.

ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు అనంతపురంలో రాబోవుసంవత్సరం లాకాలేజి స్థాపింపవలెననియు, రాయలసీమనిధికి విద్యార్థులు తోడ్పడవలయుననియు, విద్యార్థులపై మోపబడిన నిషేధపుత్తరువులు రద్దు కావలయుననికోరుచు తీర్మానములు గావింపబడెను.

బహిరంగసభ

పిమ్మట మహాసభ అధ్యక్షులు రెవరెండు కైటానుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. విద్యార్థులు పురప్రముఖులు సభకు రచ్చరి.

కైటానుగారు మాట్లాడుచు విద్యార్థులు పవిత్ర కట్టుబాటుకలిగి మహాత్ముడు సూచించిన విధమున గ్రామపునర్నిర్మాణ కార్యమునకు పూనుకొనవలయుననియు, మహాత్ముని సత్య అహింస సందేశముల ననుసరించి జీవితం గడపవలయునని ఉద్బోధించిరి.

శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య, కె రామునిమీనను, జి. రామచంద్రరావు, బి. గోటీశ్వరరావు, యం. రామకోటయ్య, భీమశంకరం, సుందరరావుగార్లు ఉపన్యసించిన పిమ్మట సభ ముగిసెను.

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, ఆగస్టు 26:—

సర్. ఏ. పి. పాత్రో నిన్నసాయంత్రం పరంపురమునకు వ్యవసాయశాఖ డైరెక్టరు డా॥ హెచ్. రామిరెడ్డిగారు ఉదకమండలమునకు వెళ్లిరి.

గాంధి కరపత్రనిషేధం

"బ్రిటిషువారికి నా విన్నపము" అని గాంధిమహాత్ముడు వ్రాసిన కరపత్రమును మదరాసు ప్రభుత్వంవారు నిషేధించిరి.

అనంతపూరుజిల్లానుండి బొగ్గు యెగుమతి చేయరాదని కలక్టరు ఉత్తరువుచేసెను.

మదరాసునగరంలో కార్మికుల జీవితత్యాగం ఆగస్టు 21 తేదీతో అంతమయ్యేవారు యందు సూచన సంఖ్య 181 గలదు. గత మూడు వారములందు అంతేగలదు.

శ్రీ టి. వి. కల్యాణసుందరం మొదలిగారి షష్టిపూర్తి

శ్రీ టి. వి. కల్యాణసుందరం మొదలిగారి షష్టిపూర్తి సందర్భమున నిన్నటిదినం కాతి మఠ విభేదములు పాటింపక తమిళ భాషాప్రియులు చింతాద్రిపేట హైస్కూలు హాలులో సమావేశమై వారిని సన్మానించిరి.

ఈ సభకు దివా॥ బా॥ సి. యస్. రత్నసభాపతి మొదలిగారు అధ్యక్షతవహించిరి.

మొదలియారుగారి తమిళభాషాపాండిత్యమును, వారిరచనల శైలిని ప్రశంసించిరి రాజా సర్ అన్నామలైశెట్టి, సి. రాజగోపాలాచారి ఎస్. సత్యమూర్తి మొదలి, పి. తాండవింగం మొదలి మున్నగు ప్రముఖులుమాట్లాడిరి. తిరువారూరు మఠంవారు మొదలియారుగారికి ఒకశాలువను సమర్పించిరి భాషావిషయములందే కాక సాంఘిక రాజకీయరంగములలో వీరొనర్చిన సేవలు ప్రశంసింపబడెను.

అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 26:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ నివరాలు ఆగస్టు 22 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	88	80	0.6
బొంబాయి	86	76	—
కలకత్తా	88	77	0.8
కాన్పూరు	90	79	0.2
కటకం	80	75	0.8
డార్జిలింగ్	61	60	0.9
ఢిల్లీ	91	79	0
జీరా డన్	93	70	0.8
జకోబాబాద్	98	80	0
కరాచి	83	76	0
లాహోరు	103	82	0
లక్నో	92	78	0.1
మదరాసు	93	75	0.5
నాగపూరు	74	70	1.5
పాట్నా	87	79	0.6
పెషావరు	103	76	0
షిలాంగ్	75	64	0.4
సిమ్లా	68	59	0.4

రూజ్వెల్టు ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

అప్పుడు అంత ప్రాముఖ్య మొసగకపోవుటవల్ల, చెడుఫలితమేదియు కలుగలేదు. నైరృతి పసిఫికులో మనవల్ల తటస్థమైన పరిస్థితిని ఎదుర్కొనుటకై, అల్యూషియను దీవులనుండి శత్రువు తనంతట తానే నీసలను ఉపసంహరించుకొనుచున్నాడు. కిస్కా, అగాలీ, ఇందుకు దృష్టాంతము.

క్విబెకు నిర్ణయములు

కడచిన కొలదిరోజులుండియు బ్రిటను కెనడా అమెరికా సంయుక్తరాష్ట్రీయుల సైనికాధికారులు స్నేహితులవలె ఏకకుటుంబీకులవలె అత్యంతమగు ఐకమత్యంతో యుద్ధక్రమయములను చర్చ యొనర్చిరి. ఇరుదేశముల అభిన్నమగు యుద్ధాశయములు సఫలియగు విధము, సత్వరముగా యుద్ధమును విజయవంతంగా ముగించు పద్ధతి, శత్రువుతో ఘోరముగా పోరుచున్న ఇతర మిత్రదేశములకు అత్యధిక సహాయము చేయవలసిన అవశ్యకత, వీటి నిగూర్చి క్విబెకులో కొన్ని నికర నిర్ణయములకు వచ్చితిమి. అనిఏవియో కదన రంగమున శత్రువుకే అవగతము కాగలవు. నేను ముందుగా వెల్లడింప బూనుకొనను.

క్విబెకు సమావేశమునకు హిట్లరు కూడ వచ్చియుండిన బాగుండెడిదని నాకు అనించుచున్నది. అతను ఇచ్చటనుండి చర్చలను నిర్ణయములను గమనించియున్నచో, వ్యర్థమగు యుద్ధము సాగించుటకన్న తెలివిగా లొంగిపోవుట మంచిదని ఎంచెడివాడే. తర్వాత ఎప్పుడో అంతా అయిన తర్వాత లొంగుటకన్న ఇప్పుడు లొంగుట ఎక్కువ లాభపాటియని తప్పక తోచియుండెడిది.

హిట్లరుకువచ్చిన విద్య ఒక్కటే-ప్రక్క దేశములను మెంటట లేనిబోని వాగ్దానములచే మంచిమాట చేసికొనుట, తర్వాత తరిచూచి దెబ్బకొట్టి అడుగున పడద్రోయుట. తర్వాత తన్నడింద బానిసదేశములుగా చేసికొనుట. జపానువారికివచ్చిన విద్యకూడ ఇదే. వారి మనోభావములన్నియు రాక్షసమగుటవల్లనే ఇరుగుపొరుగు దేశములతోటి పొత్తులతో సుఖముగా నుండు విధానము వారికి తెలియదు. మన క్విబెక్ సమావేశోద్దేశ్యములకు ఫలితములకు వారు ఆ పార్శ్వము కల్పించుచున్న కారణము ఇదే.

మిత్రదేశములను వేరుపరచు తంత్రం

మిత్రమండలి దేశములమధ్య సిద్ధేదములు పెట్టి కలియకుండచేసి ఒకదాని తర్వాత ఒకదానిని [illegible] శత్రువు విడదీయనాడలేదు. కాని అది ఫలించదు. జర్మను ప్రచారమునకు లోబడి మిత్రమండలి దేశములు విభేదములు పడవు

శాశ్వతశాంతిని ప్రతిష్ఠించుట

సౌభ్రాతృత్వముతో మెలగురీతిని విడినాడి కొన్ని దేశములు బందిపోటుదారులవలె తయారగుటవల్ల వాటిని అణచుటకుగాను యుద్ధము లో మనపుత్రులను పుత్రికలను బలి యిచ్చుచున్నాము. మరల ఇట్టిదుస్థితి తటస్థకూకాకుండ మరల ఇట్టి బందిపోటులు జరుగకుండ ఈలేప తగినబందోబస్తులు చేయగలము. శాశ్వతశాంతి ప్రతిష్ఠకొరకే మిత్రదేశములు ఎదురుచూచుచున్నవి. ఆసంగతిని గూర్చి క్విబెకులో చాలాపటలముగా ఆలోచించితిమి. కోటాను కోట్ల ప్రపంచవాసులమనస్సులలో ఈ సంగతే మెదలుచున్నది.

ప్రపంచ నిర్మాణము

యుద్ధము ముగిసిన తర్వాత ప్రాతఃకాలపు సుఖపరిస్థితులు తిరిగి నెలకొనునని చాలామంది నోళ్లు తెరచుకొని యున్నారు. కాని అప్పటికన్న సుఖదాయకమగు రీతిగా ప్రపంచమును పునర్నిర్మించుకొనగలము అను ఆశ నాకున్నది. మిత్రమండలి దేశముల ఐకమత్యమువల్ల యుద్ధసమయమున అత్యద్భుత కార్యములను సాధించుచున్నప్పుడు, శాంతి సమయమున సమష్టి కృషివల్ల నూతన ప్రపంచ వ్యవస్థను ఏర్పాటు చేసికొనుటకు ఎందుకు వీలుండదు? యుద్ధమునకు పూర్వముకూడ ప్రపంచములో లేమి యుండెను. యుద్ధానంతరము దానిని పూర్తిగా ఏల పారద్రోలరాదు? ఎవ్వరికి తండి బట్టకరవులేకుండ ఎందుకుచేయరాదు? ప్రపంచములో యుద్ధము మళ్లీ పుట్టకుండ ఇవి వరకు చెయ్యలేదు. ఇకముందు ఎందుకు చెయ్యకూడదు? నేను నిర్వచించిన నాలుగుస్వాతంత్ర్యములలో భయదారిద్ర్యములనుండి విముక్తి ముఖ్యతమము. నేను తెలిపిన నాలుగు స్వాతంత్ర్యములను అట్లాంటిక్ ప్రణాళికయు అపాధ్యమనువారిని మాచిన నాకు గిట్టదు. 1½ శతాబ్దముల క్రిందట, వారు జీవించియుండిన, అమెరికాసంయుక్తరాష్ట్రీయుల స్వాతంత్ర్య ప్రకటన అసంభవ మనెడివారే. వెయ్యి సంవత్సరములక్రిందట వారు బ్రతికియుండిన చో, బ్రిటిషుప్రజల హక్కులను శాసనబద్ధము చేయు మాగ్నా కార్టా అచరణసాధ్యము కాదనెడి వారే. ఉన్నతాదర్శములు క్రమంగా నిరంతర యత్నఫలితంగా కాని సఫలము కావేరవు. నిన్ను నీవు ప్రేమించుకొనునట్లితరులనుకూడా ప్రేమింపుము అను బైబిలు సూక్తి కొంతకాలమున కైనను ప్రపంచములో అక్షరాలా అమలు జరుగితీరును."

రేషనింగు స్కీము

పత్రికల సద్భావసహాయము

ఢిల్లీ, ఆగస్టు 25:—

రేషనింగు స్కీమును అమలు జరపడంలో రాష్ట్రీయ ప్రభుత్వములవారు విధిగా పత్రికలవారి సద్భావసహాయములను పొందవలెనని కోరుతూ ఇండియా ప్రభుత్వంవారు రాష్ట్రీయ ప్రభుత్వాలకు వ్రాశారని తెలిసింది. ఇండియా ప్రభుత్వంవారు యేడు అంశాలకు అత్యధికమైన ప్రాముఖ్యతను యిచ్చారు.

1. రేషనింగు అనగా లభ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకందరికికూడా సరిగా లభించేలాగు చేయడమేగాని హాటిని ప్రజలు తక్కువగా తినేలాగు చేయడమేకూడదు. 2. రేషనింగుస్కీములో ధరలకంట్రోలు వుండి తీరవలెను, 3. ఈ స్కీముయొక్క పద్ధతియున్ను వివరాలున్ను వీలైనంతవరకు ప్రజలందరికీ వక్కరీతిగానే వుండవలెను. దానిలో అన్నికూడా చేరవలెను. 4. ఈ స్కీముకు న్యాయశాస్త్రసంబంధమైన అధికారం వుండవలెను. దీనిని అమలుజరుపుటకు నియుక్తులైన వారందరున్ను మిక్కిలి సమర్థులైనవారుగా వుండవలెను. 5. ఆయా ప్రాంతాలలో స్థానిక ఆహారపదార్థాల సహకార సంఘాలను లేక ఆహారపదార్థాల కంట్రోలు సంఘాలను యేర్పరచవలెను. 6. ఆయా ప్రాంతాలలోని వాణిజ్యసంస్థలను ప్రభుత్వంవారి ధాన్యం దుకాణాలను వుపయోగించవలెను. 7. సమయానికి అక్కరకు వచ్చే నిమిత్తము బియ్యం మొదలైన వాటిని ముఖ్యంగా నిలువచేయవలెను. అని ఇండియా ప్రభుత్వంవారు వ్రాశారని తెలిసింది.

రాజపాయి విద్యార్థిసభలో అల్లరి

రాజపాయి, ఆగస్టు 26:—

మొన్నను రాజపాయిలో విద్యార్థుల సభ జరిగింది. సభ ముగియగానే భోలానాథు పరిషత్కార్యాలయంద్వారా మెడట గలభా జరిగింది. తరువాత ప్రతినిధుల శిబిరంవద్ద కొట్లాట జరిగింది. గాయాలు తగిలినవారిని పదిమందిని మొన్న రాత్రి ఆసుపత్రిలో చేర్చారు.

అర్ధరాత్రివేళ పెక్కువందల మంది సుపుగా సన్మానసంఘంవారి కార్యాలయంలో చొరబడ్డారు. రెండు పార్టీలవారున్ను వకరిమీద వకరు రాళ్లను విసిరారు. ఒకనికి బలమైన గాయాలు తగిలాయి. అతనిని ఆసుపత్రిలో చేర్చారు.

22 తేదీ రాత్రి సుభాసిసెను అనే అతనిని యెవరో కత్తితో పొడిచారు. అతనిని ఆసుపత్రిలోచేర్చారు. అతడింకా ప్రాణాపాయస్థితిలోనే వున్నాడు.

భారత అసెంబ్లీ సెషను ముగిసింది

ఢిల్లీ, ఆగస్టు 25:—

భారత అసెంబ్లీలో యీ వారం ఢిల్లీ విశ్వవిద్యాలయ చట్టము పవరణబిల్లు వోటింగు లేకుండానే ఆమోదింపబడెను. ముస్లింలీగు పార్టీవారు ప్రతిఘాటరుగా వున్నారు. ఈ వారంతో అసెంబ్లీ సెషను ముగిసింది.

శరత్కాలపు సెషను నవంబరు నెల 8 వ తేదీని ప్రారంభమవుతుందనిన్నీ యీ సెషను కొద్దిరోజులు మాత్రమే జరుగుతుందనిన్నీ తెలిసింది.

అమెరికావారి అరువుకవులు రవాణాలెక్కలు

రూజవెల్టు ప్రకటన

వాషింగటను, ఆగస్టు 26:—

అరువుకవులు సప్లయిలనుగూర్చి ప్రెసిడెంటు రూజవెల్టు తన 11 వ నివేదికను అమెరికా కాంగ్రెసుసభకు నివేదించెను. గత మూడాంతములవరకు 1400 కోట్ల డాలరుల కిమ్మతుగలవరకు అరువు కవులు పద్ధతిగా అమెరికానుంచి ఇతర రాజ్యాలకు సప్లయి చేయబడెను. ఇందులోసగము కిమ్మతు వరకు ఆయుధసామగ్రి యైయున్నది. పై మొత్తములో 445, 80 లక్షల డాలరులు వరకు ఇంగ్లాండుకు సప్లయి చేయబడెను. 244, 40 లక్షల డాలరులు వరకు రష్యాకు సప్లయి చేయబడెను.

అమెరికా ప్రభుత్వానికి కొత్త యుద్ధ ఋణములు అక్కరలేదని రూజవెల్టు ఆ నివేదికలో తెలియచేసెను. విజయము చేకూరవలెను. శాంతి ఏర్పడవలెను. ఈ రెండు లభిస్తే అరువుగా యిచ్చిన వరకులబాకీలన్నీ వసూలుకాగలవు. శత్రువు చేతిలో తుగా లొంగి లోబడేవరకు ఆ దెబ్బ కొట్టుతూనే ఉంటాము. అని రూజవెల్టు వ్రాసెను.

స్టేటుకాన్సిలు సభ

ఈవారసాయంకాలం భారత స్టేటు కాన్సిలు సభ స్వల్పకాలంవరకు మాత్రమె జరిగింది. నేను అసెంబ్లీలో ఆమోదించబడిన ఢిల్లీ విశ్వవిద్యాలయ చట్టము పవరణ బిల్లును కార్యదర్శి సభలో వుంచాను. ఈ సభ మళ్లీ ఎల్లుండి జరుగుతుంది. ఆనాడు యీబిల్లునుగురించి చర్చజరుగుతుంది.

సరిహద్దు రాష్ట్ర మంత్రివర్గం

శాస్త్రీయ హోదాను గూర్చి ఫెడరల్ కోర్టుకు దరఖాస్తు

పెషావర్, ఆగస్టు 25:—

ప్రస్తుతమువున్న సరిహద్దు రాష్ట్రమంత్రివర్గము శాసనసభలోని అధిక సంఖ్యాక సభ్యుల అభిమానాన్ని చూరగొనటం లేదు కాబట్టి ఇది అశాస్త్రీయమైనది. అని ఫెడరల్ కోర్టులో కాంగ్రెసుపార్టీ వారొక దరఖాస్తును తేనున్నారని తెలుస్తోంది.

శాసనసభలోని సభ్యులసంఖ్య 49 ఉండాలి. ఒక నిక్కుస్థానం ఖాళీగాఉంది. పదిమంది కాంగ్రెసుసభ్యులను నిర్బంధంలో ఉంచి మెజారిటీ సంపాయించి పరిపాలన నిర్వహ రాదని కాంగ్రెసుపార్టీ ఆక్షేపణ.

అరెస్టుచేసి మళ్లీవదలేశారు

దక్కను హైదరాబాదు, ఆగస్టు 25:—

హరిశ్చంద్రలాలా వి. బి. జోషీ ఎల్. ఎల్. కులకర్ని, ఏ. గణేశదేశపాండే, హరిలాల కొఠారీ, రాఘవేంద్రరావుగార్లను ఈ నెలలో అరెస్టుచేసి సెంట్రలుజైలులో రాజకీయబైదీలనుగా వుంచారు. ఎట్టివరకులన్ను లేకుండా వీరినందరినీ నిన్నరాత్రి వదిలేశారు. మరి అయిదుగురుమాత్రమే యిప్పుడు జయిలులోవున్నారు.

నైజాంరాజ్య ఆర్యప్రతినిధిసభ కార్యదర్శి పండిత నరేంద్రజీగారు గుల్బర్గాలో చేసిన వుపన్యాసం శిక్షార్హమైనదిగా వుందని హైదరాబాదు పోలీసువారు వీరిని హైదరాబాదు రక్షణచట్టం 31 వ నిబంధన కింద అరెస్టుచేశారు. వీరి చేతులకు బేడీలు తగిలించారు. గాని తరువాత వాటిని తీసేశారు.

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదధూమణ, వీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల వార్షీలు మీమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసెను.

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0

16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (దక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.



కన్యాకుమారి ఆలయం

హామామ్‌సబ్బుయొక్క నూతన ఆకారమును తిలకించుడు.

టాంకో సేల్స్ డిపార్టుమెంట్

మద్రాసు - శీర్షిండ్రాబాదు.

హిందూదేశపు దక్షిణకొనయున్న కన్యాకుమారి అగ్రంలో, పూజాపున స్కారములకు ప్రఖ్యాతి గాంచిన కన్యాకుమారి ఆలయం వుంది. జీలకొలది ప్రజలు అన్నిశాలలులలో ద్విసాగర్ సంగమస్థలంవద్ద, నిర్మలశీతలోదకములో గృంకులిడుచున్నారు.

ఆవిధముగనే హిందూదేశములో లక్షలాది జనులు సామాన్ సబ్బుయొక్క తేటదైన నురుగుతో స్నానమాచరించి ఆనందించుచున్నారు.

హా మా మ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

T. S. 2944

Edited, Printed& Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetry St, Madras.